


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 25 నవంబర్ 2025

పేజీలు - 08




# కార్పొరేషన్‌పై ఫోకస్!



మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకే కడప నగర బాధ్యతలు పూర్తిగా కట్టబెట్టారు. ఆయనకు మాజీ మేయర్ సురేష్ బాబు, ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డిలు సహకరిస్తున్నారు.

- కడప నగరంలో మారుతున్న సమీకరణలు
- టీడీపీతో టచ్‌లో మరో నలుగురు వైసీపీ కార్పొరేటర్లు
- సీటు గ్యారెంటీ హామీతో మంతనాలు?
- వచ్చే నెల టీడీపీలో చేరే అవకాశం
- అన్నీ తానై వ్యవహరిస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి
- క్షేత్రస్థాయి పర్యటనలతో దూకుడు పెంచిన ఎమ్మెల్యే మాధవీరెడ్డి
- అధినేత హామీతో ఏకతాటిపైకి వచ్చిన వైసీపీ కార్పొరేటర్లు
- ఎవరూ.. జారిపోకుండా ఆపార్టీ నేతల నిఘా?

## నేడో..రేపో మరో నలుగురు వైసీపీ కార్పొరేటర్లు జంప్?

2 పేజీలో

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

వచ్చే కార్పొరేషన్ ఎన్నికలకు అధికార టీడీపీ - ప్రతిపక్ష వైసీపీలు అప్పుడే రాజకీయ సమీకరణలు మొదలు పెట్టాయి. మేయర్ పీఠమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఎన్నికల్లో హెూరాహెూరీ తలపడే అవకాశం కనిపిస్తోంది. కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డిలు కడప కార్పొరేషన్ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కడప నగరంలో తన సత్తా ఏమిటో మరోసారి నిరుపించుకోవాలనే పట్టుదలగా ఉన్నారు. కార్పొరేషన్ మేయర్ స్థానం రిజర్వేషన్ ఖరారు కాకపోవడంతో టీడీపీ అభ్యర్థి ఎవరనేది స్పష్టత రావడం లేదు. అయితే అభ్యర్థి ఎవరనేది పక్కన పెడితే బరిలో తలపడేది మాత్రం శ్రీనివాసరెడ్డినే. ఇక వైసీపీ నుంచి ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబం నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, నలుగురు వైసీపీ కార్పొరేటర్లు తాజాగా టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. సీటు గ్యారెంటి హామీతో చర్చలు పూర్తయినట్లు సమాచారం. వచ్చే నెలలో టీడీపీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### అర్జీదారులు సంతృప్తి చెందేలా

## నాణ్యమైన పరిష్కారం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ..మిగతా 2పేజీలో

### వాటర్‌గండిలో ఇరువురు

## యువకుల మృతి



**చెన్నూరు, మేజర్ న్యూస్:** చెన్నూరు మండల పరిధిలోని వాటంగండి ప్రాంతంలో పెన్నా నదిలో విహార యాత్ర నిమిత్తం స్నేహితులతో కలిసి వెళ్లిన ఇద్దరు యువకులు నీటిలో మునిగిపోయిన యువకులు గండం రోహిత్ (16),కసినేని నరేష్ (18) మృతదేహాలు లభ్యమైనట్లు చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. మృతదేహాల కోసం పోలీసులు స్థానిక జాలర్ల సహాయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడంతో సోమవారం ఉదయం ఇద్దరి మృతదేహాలు బయటపడ్డాయి. అనంతరం పోస్టుమార్టం నిర్వహించడానికి మృతదేహాలను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.నరేష్ తండ్రి కసినేని నాగేశ్వర రావు, రోహిత్ తండ్రి కొండన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

### రహదారిపై అయ్యప్ప స్వాములు

## బైఠాయింపు

దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

అయ్యప్ప ఆలయ స్థలాన్ని ఆక్రమనను అడ్డుకున్నందుకే దాడులు

గురు స్వామి మాలె నరసింహారెడ్డి



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలోని క్రాస్ రోడ్డు వద్ద సోమవారం బద్వేలు – కడప ప్రధాన రహదారిపై అయ్యప్ప స్వాములు బైఠాయించారు వివరాల్లోకి వెళ్తే అయ్యప్ప స్వామి ఆలయం వెనుక బాగాన రెడ్డిపల్లె గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఆంజనేయులు అతని కుమారుడు శివ జెసిబి యంత్రంతో చదును చేస్తుండగా అయ్యప్ప గురు స్వామి మాలె నరసింహారెడ్డి అడ్డుకునే ప్రయత్నం చేయడం ..మిగతా 2పేజీలో

## ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధంగా వల్లూరు సచివాలయం




6లో

## వాటర్ గ్రిడ్ పథకం పనులు త్వరగా పూర్తి చేయాలి

6లో



# నేషనల్ హైవే రోడ్డుపై ప్రమాదాలను నివారించేలా చర్యలు చేపట్టాలి

### రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సిబ్బందికి పలు సూచనలు రూరల్ సీఐ కృష్ణయ్య..!



**గోపవరం మేజర్‌న్యూస్ :** నేషనల్ హైవే 67 రోడ్డును పరిశీలించిన రూరల్ సీఐ కృష్ణయ్య సోమవారం పరిశీలించారు. గత కొద్ది రోజులుగా నేషనల్ హైవే రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలు తరచూ ప్రమాదాల బారిన పడుతూ ఉండడంతో బద్వేల్ రూరల్ పోలీసులు అప్రమత్తమై ప్రమాదాలను నివారించే భాగంగా బద్వేల్ రూరల్ పరిధిలోని మడకలవారిపల్లె వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన నేషనల్ హైవే 67 రహదారినపై నేషనల్ హైవే సిబ్బంది ప్రమాదాలుజరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చిన సీఐ కృష్ణయ్య హైవే సిబ్బంది హైవే సమీపంలోని మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అదేవిధంగా అటు ఇటు వెళ్లే వాహనాలు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం రోడ్ల మధ్య భాగంలో ఏర్పాటు చేసిన డివైడర్లను పరిశీలించారు. ఆయన వెంట బద్వేల్ రూరల్ పోలీస్ సిబ్బంది నేషనల్ హైవే అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బాలాయపల్లి ఎస్సీ కాలనీవాసులకు స్మశాన స్థలాన్ని కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించండి



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కాశినాయన మండలంలోని బాలాయపల్లి గ్రామంలో సుమారు 120 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ఈ గ్రామం నుండి కాలము తీరి చనిపోయినప్పుడు భూస్థాపితం చేసేందుకు స్థలము లేక అనాది కాలము నుండి తీసుకెళ్లి వాగులో రాళ్లు తీసి భూస్థాపితం చేసి తిరిగి ఆ రాళ్ళను పైన పెట్టి వచ్చేవారు. కొన్ని రోజులకు ఆ సమాధి కనపడేది కాదు, ఇలా 50 సంవత్సరాల నుండి జరిగేది. అయితే ప్రస్తుత ప్రభుత్వం లోనైనా ఎస్సీ మాదిగ కులమునకు చెందిన వారికి స్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎస్సీ మాదిగలకు ప్రస్తుతం వాగు పైపక్క ఉన్న 40 సెంట్లు ప్రభుత్వ భూమిని స్మశాన స్థలంగా కేటాయించి అక్కడ బోర్ వేసి కాలకృత్యాలు తీర్చుకునేందుకు, తొట్టి ఒకటి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వారు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. జిల్లా కలెక్టర్ గారు ! మీరైనా స్పందించి ఎస్సీలకు స్మశాన భూమిని కేటాయించి మౌలిక సదుపాయాలైన బోర్ మరియు తొట్టి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# కార్పొరేషన్‌పై ఫోకస్!

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికలు కూతవేటు దూరంలో కనిపిస్తుండటంతో కడప కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని తెలుగుదేశం - వైసీపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎంతో కీలకమైన కార్పొరేషన్‌ను దక్కించుకునేందుకు రెండు పార్టీలు అప్పుడే పావులు కదుపుతున్నాయి. ఇటీవల కడప కార్పొరేషన్ వేదికగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సీటు హాట్‌గా మారింది. ఎలాగైనా సరే కార్పొరేషన్‌పై టీడీపీ జెండా ఎగురవేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు), కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి గట్టి పట్టుదలగా ఉన్నారు. ఆమేరకు వ్యూహాలు రచిస్తూ క్షేత్రస్థాయికి పార్టీని పటిష్టపరుస్తున్నారు. డివిజన్, వార్డు స్థాయిలో బలమైన నేతలను కలుపుకుంటూ, కొత్తవారికి అవకాశం కల్పిస్తూ దూసుకుపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతంగా గ్రౌండ్ లెవెల్‌కు పార్టీ విస్తరించింది. వచ్చే కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా ఇటీవల పార్టీ డివిజన్ ఇంఛార్జిల నియామకం కూడా పూర్తయింది. నగర కమిటీలోనూ పాత చింతకాయపచ్చడిని పక్కన పెట్టి కొత్తవారికి స్థానం కల్పించి నూతనోత్సాహం నింపారు. కడప నగరంలో తన సత్తా ఏమిటో మరోసారి నిరుపించుకోవాలనే పట్టుదలగా ఉన్నారు. కార్పొరేషన్ మేయర్ స్థానం రిజర్వేషన్ ఖరారు కాకపోవడంతో టీడీపీ అభ్యర్థి ఎవరనేది స్పష్టత రావడం లేదు. అయితే అభ్యర్థి ఎవరనేది పక్కన పెడితే బరిలో తలపడేది మాత్రం శ్రీనివాసరెడ్డినే. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే వాసు వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నారు. వైసీపీకి పట్టున్న డివిజన్లపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ శ్రేణులను బలోపేతం చేస్తూ ద్వితీయస్థాయి నేతలకు అండగా నిలుస్తున్నారు. అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే 8 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మరో నలుగురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ నేతలతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. వీరు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నా.. కార్పొరేటర్ సీటు గ్యారెంటీపైనే కొంత స్పష్టత రావడం లేదు. ఆయా డివిజన్లలోని టీడీపీ క్యాడర్ కొంత వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ, క్యాడర్‌ను బుజ్జగించి కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకునేందుకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబర్ చివరి వారంలో వీరి చేరిక ఖాయంగా కనిపిస్తోంది.

మరోవైపు కమలాపురం నియోజక వర్గ పరిధిలోకి వచ్చే కడప నగర కార్పొరేషన్ డివిజన్లలో ఎట్టి పరిస్థితుల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి సీఎం చంద్రబాబు వద్ద మరింత పరపతి పెంచుకోవాలని కమలాపురం నియోజక వర్గ సీనియర్ నేత, ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డిలు సైతం కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే పుత్తా అనుచర వర్గంలో నగరంలో ఏకతాటిపైకి వచ్చి కార్పొరేషన్ ఎన్నికలపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా టీడీపీ కార్పొరేషన్ ఎన్నికలపై గురిపెట్టి అడుగులేస్తుండగా వైసీపీ కూడా స్లోఅండ్ సైలెంట్‌గా పావులు కదుపుతోంది.

**పాతవారికే అవకాశం కల్పించనున్న వైసీపీ?..**

ప్రతిపక్ష వైసీపీ కడప కార్పొరేషన్‌పై తన పట్టు సడలకుండా ఎత్తులు వేస్తోంది. నాలుగు వర్గాలుగా కొనసాగుతూ వచ్చిన ఆపార్టీ కార్పొరేటర్లు నగరంలో మారిన సమీకరణల నేపథ్యంలో ప్రస్తుతం ఏకతాటిపై కనిపిస్తున్నారు. తమపై దూకుడు ప్రదర్శించేందుకు టీడీపీ నేతలకు అవకాశం ఇవ్వకూడదని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినేత వైయస్.జగన్ కూడా కడప నగర రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకే కడప నగర బాధ్యతలు పూర్తిగా కట్టబెట్టారు. ఆయనకు మాజీ మేయర్ సురేష్ బాబు, ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డిలు సహకరిస్తున్నారు. ప్రస్తుత వైసీపీ కార్పొరేటర్లకే తిరిగి పోటీ చేసేందుకు అధినేత నుంచి స్పష్టమైన హామీ లభించినట్లు తెలుస్తోంది. దీంతో వారే వచ్చే ఎన్నికల బరిలో ఉండే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్ల డివిజన్లలో కూడా ఇప్పటికే పోటీ అభ్యర్థులను ఆపార్టీ నేతలు సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే మేయర్ స్థానం రిజర్వేషన్‌లో మహిళకు కేటాయిస్తే వైసీపీ నుంచి ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుటుంబం నుంచి పోటీ చేస్తారన్న చర్చ జరుగుతోంది. ఆమేరకు రవీంద్రనాథ్‌రెడ్డి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. జనరల్ అయితే ఆయనే బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీన్ని బట్టి చూస్తేనే కార్పొరేషన్ ఎన్నికలను వైసీపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందో చెప్పవచ్చు. ఏదిఏమైనప్పటికీ టీడీపీ - వైసీపీలు కార్పొరేషన్ ఎన్నికలపై ఫోకస్ పెంచాయి.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా..**
**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

సిద్దవటం మండలం టక్కోలు గ్రామానికి చెందిన బి. శివకుమార్ అను నాకు లింగం పల్లె గ్రామ 2ఎకరాలు డీకేటి పట్టా భూమిలో కరెంట్ కనెక్షన్ ఇప్పించవలసిందిగా కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. సి.కె.దిన్నె మండలం ఊటూకూరు గ్రామానికి చెందిన షేక్ మౌలాలి అను నాకు పక్షవాతం వచ్చిందనీ ఫించన్ మంజూరు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. జమ్మలమడుగు మండలం రాజీవ్ నగర్ కాలనికిచెందిన షేక్ మస్తాన్ బీ మా ఇంటి ముందు గోడ కట్టి కొందరు వ్యక్తి దౌర్జన్యం చేయుచున్నారనీ గోడ తొలగించి న్యాయం చేయగలరని కోరుతూ సోమవారం అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష, రంగస్వామి,డి.ఆర్.డి.ఏ. పి.డి. జి. రాజ్యలక్ష్మి, ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై అయ్యప్ప స్వాములు బైఠాయింపు

(మొదటి పేజీ తరువాయి)



జరిగింది ఈ క్రమంలో ఆంజనేయులు అతని కుమారుడు శివ మాలె నరసింహారెడ్డి పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరిగింది దీంతో హుటాహుటిన అంబులెన్స్ వాహనంలో కడప రిమ్స్ ఆస్పత్రికి నరసింహారెడ్డిని తరలించారు ఈ నేపథ్యంలో అయ్యప్ప ఆలయ స్థలాన్ని ఆక్రమించడాన్ని అడ్డుకున్న అయ్యప్ప మాల ధారణలో ఉన్న గురు స్వామి మాలె నరసింహారెడ్డి పై దాడి చేయడంతో నిరసిస్తూ అయ్యప్ప స్వాములు కడప - బద్వేల్ ప్రధాన రహదారిపై బైఠాయించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని నిరసన తెలిపారు

## చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలి

### నగరపాలక వైద్యాధికారి డాక్టర్ రమేష్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహాయ సహకారాలు తప్పనిసరిగా సహకారం అందించాలని కడప నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. సోమవారం కడప నగర పర్యటనలో భాగంగా 9 వ డివిజన్ నందు ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద మహిళలతో మాట్లాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే అందరీ సహకారం అవసరమన్నారు. మన చుట్టుపక్కల ఖాళీ స్థలాలలో చెత్త వేయవద్దని ఇంటి వద్దకు వచ్చే శానిటరీ సిబ్బందికి అందించాలని కోరా రు. ఇంటి వద్ద ఉన్న సైడ్ కాలువలలో ఎటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకూ డదని తెలిపారు. అలా వేయడం వల్ల దోమల ఉత్పత్తి అవు తాయన్నారు. దోమలవల్ల అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేనిటరీ ఇన్స్పెక్టర్‌లు సెక్రెటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పునీత లారెన్స్ అనాథశ్రమంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చెన్నముక్కపల్లె సచివాలయం పరిధిలో ఉన్న పునీత లారెన్స్ వృద్ధాశ్రమం, అనాథాశ్రమంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఇలియా రాణి, డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వారికి రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించారు. అందరికీ పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇలియా రాణి మాట్లాడుతూ రోగాల నివారణలో జీవన శైలి, ఆహార నియమాలు, ఆరోగ్య జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని తెలిపారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అంటూ అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగ భూషణం, పర్యవేక్షకులు,కృష్ణ ప్రియా, ఆశ్రమ నిర్వాహకులు చెన్నయ్య, ప్రయోగశాల సిబ్బంది దుర్గాప్రసాద్, గ్రామ ఆరోగ్య సిబ్బంది ప్రసన్న, మెహ తాజ్, మహిత, ఆరోగ్య కార్యకర్తలు సుబ్బారాయుడు, గ్రామ ప్రసూతి సహాయ కురాలు సుగుణ, ఆశ కార్యకర్తలు సుజత, ఆరోగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతోనే జీవితానికి సార్ధకత

## జోన్ చైర్మన్‌లయన్ వెంకట సుబ్బయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** సాటి మనుషులకు సేవ చేసినప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జోన్ చైర్మన్ లయన్ అనంతబొట్ల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక మానస సమావేశ మందిరంలో క్లబ్ జోన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా నియమితులైన రాజంపేటకు చెందిన క్లబ్ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడును క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పేదలు, వ్యాధిగ్రస్తులు, అభాగ్యులను ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ చక్కటి వేదిక అన్నారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సేవ మార్గంలో ముందుకు నడిచేందుకు లయన్స్ క్లబ్ తనకు ఎంతో దోహదపడిందన్నారు. దేవస్థానం చైర్మన్ గా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత తాను స్థానిక చెంచులకు ప్రతినెలా ఉచితంగా స్వర్శ దర్శనం కల్పించే నిర్ణయం తీసుకోవడం తనకెంతో తృప్తినిచ్చిందన్నారు. లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న పలు రకాల రుగ్మతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ నడు బిగించాలన్నారు. సేవతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే ఉత్తమ సమాజాన్ని నిర్మించగలమన్నారు. మరో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ జొన్నలగడ్డ రామచంద్ర ప్రకాశరావు మాట్లాడుతూ ప్రధానంగా యువత లో సేవా స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో సేవాగుణం పెంపొందిస్తే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, రీజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్, రాజంపేట జోన్ చైర్మన్ చంద్రానాయుడు, క్లబ్ సభ్యులు సంజీవరెడ్డి, గునిశెట్టి శ్రీనివాసులు, రాఘవేంద్ర వర్మ, గౌరీ శంకర్, దేవతి రవీంద్రనాథ్, ముఖేష్, జిల్లాలోని రాయచోటి, రాజంపేట, ప్రొద్దుటూరు, పులివెందుల క్లబ్ ప్రతినిధులు తమ సంస్థల కార్యక్రమాలను వివరించారు.

# 29,30 తేదీల్లో కడప బాలోత్సవం - 2025




**కడపటౌన్, మేజర్‌న్యూస్:** నగరంలో ఘనంగా జరగనున్న "కడప బాలోత్సవం–2025" కార్యక్రమం సన్నాహకాలు పూర్తి వేగం పుంజుకున్న నేపథ్యంలో సోమవారం కడప బాలోత్సవ కమిటీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కడప బాలోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నాగముని రెడ్డి, అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పిల్లల సృజనాత్మకత, ప్రతిభ, ఆటపాటలతో కూడిన సాంస్కృతిక వైభవాన్ని బయటపెట్టే మహోత్సవంగా నిర్వహించబోతున్నామని తెలిపారు.వేలాది మంది పిల్లలు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనే ఈ బాలోత్సవంలో చిత్రలేఖనం, నృత్యం, కథలు, ఉర్దూ తెలుగు ఇంగ్లీష్ భాషలలో ఉంటాయి. వ్యాసరచన, కవితలు, నాటికలు, విజ్ఞాన శాస్త్రీయ ప్రదర్శనలు తదితర రంగాలలో పోటీలు నిర్వహించబడతాయని చెప్పారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయబడతాయని వివరించారు. కడప జిల్లా పిల్లల భవిష్యత్తుకు దోహదపడే ఈ మహత్తర కార్యక్రమాన్ని అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం నవంబర్ 29, 30 తేదీల్లో ఘనంగా జరగనుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన విద్యార్థులందరూ ఆయా పాఠశాలల ద్వారా గూగుల్ లింక్ లో నమోదు చేయాలని 25వ తేదీ కి పూర్తి చేయాలని తెలిపారు. స్పాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉందని ఈ సందర్భంగా విద్యార్థులకు, విద్యాసంస్థల యాజమాన్యాలకు తెలియజేశారు. గౌరవ సలహాదారులు వీర సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైనటువంటి అన్ని రకాల ఏర్పాట్లను చూస్తున్నట్లు మధ్యాహ్నం భోజనాలు అందుబాటులో ఉంటాయని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని పిల్లల కలలని, ప్రతిభని ప్రోత్సహించాలని కోరారు. ఈ సమావేశంలో బుద్దిష్ట కల్చరల్ సొసైటీ కుమార్ స్వామి రెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు రవి, ఉద్యోగ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులు, రాజశేఖర్ రాహుల్, వెంకటేశ్వర్లు, శివరాం వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా తొండూరు వాసుదేవాచారి



**తొండూరు, మేజర్‌న్యూస్:** అఖిల భారత అభ్యుదయ వేదిక కడప జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం సోమవారం ఎస్టియు భవన్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరిగింది. సామాజిక సేవా పట్ల నిబద్ధత, ప్రజావ్యవహారాల్లో చురుకైన పాత్ర, వేదిక కార్యకలాపాల్లో నిరంతరంగా చూపుతున్న కృషిని గుర్తించిన సంఘం, తొండూరు వాసి వాసుదేవాచారిని జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం అభ్యుదయ వేదిక నిబద్ధంగా పని చేస్తున్నదని తెలిపారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యువత, ప్రజాసంఘాలు కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం వేదిక చేపడుతున్న కార్యక్రమాలకు మరింత ఉత్సాహం, వ్యాప్తి కల్పించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలతో సమన్వయం చేసి సామాజిక-విద్యా రంగాల్లో సేవలను విస్తరించడం తన లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కారాల దిశగా పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** దేశం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటం మరువలేమని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు చెవ్వ దుష్యంత్ రెడ్డి వైయస్ మదన్ మోహన్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 219 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు బ్రిటిష్ వారిపై ఆయన పోరాటం చేసిన స్ఫూర్తితోనే ఎంతోమంది స్వాతంత్ర సమర యోధులు ఉద్యమాలు చేశారన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు తదనంతరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 6 వ తరానికి చెందిన వారి సురేష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో విగ్రహావిష్కరణ చేసిన వైయస్ అవినాష్ రెడ్డికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, వేల్పుల రాము, బలరామిరెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, పులివెందుల వైఎస్ఆర్సిపి పట్టణాధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కోడి రమణ, ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్, రసూల్ అజ్జు, గుట్టభాస్కర్ రెడ్డి, రామ్‌మల్లేశ్వర్ రెడ్డి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సురేందర్ రెడ్డి, నల్లగొండవారిపల్లి సునీల్ రెడ్డి, కనక, వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవనోపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆయా ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్ట్ నిధుల ద్వారా జీవనోపాధి పెంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపిడిఓ కుళాయమ్మ, ఏపిఎం వెంకటేశ్వర రావు వెల్లడించారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో మండల సమాఖ్య వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల సభ్యులు పవ్వదనం, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు. అలాగే మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత మాట్లాడుతూ అంగన్వాడీ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల సమాఖ్య కొత్త సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, ఎస్బిఐ ఫీల్డ్ అధికారి మహీందర్ రెడ్డి, సీసీలు రామలింగయ్య, అనిల్, బాబు, జయ లక్ష్మీ, రెడ్డయ్య, సదాశివుడు, గంగరాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# గొంటువారిపల్లెలో కలెక్టర్ ఆదేశాలను లెక్కచేయని భూ ఆక్రమణదారులు



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కాశినాయన మండలం గొంటువారిపల్లె గ్రామములో భూ ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తు న్నారు. కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కజేయకుండా ఆక్రమణ భూమిలో పం టలు సాగుచేస్తున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామములో ఇటీవల సర్వే నెంబర్ 171/1, 174/1లో వాగు పోరంబోకు భూమిని, బోయిళ్ల నరసింహ అనే వ్యక్తులు ఆక్రమించుకొని చుట్టూ ముళ్ళకంచే వేసుకుని పట్టభూములకు దారి ఇవ్వకుండా దౌర్జన్యం చేశారు. ఈ విషయం బాధితులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ముళ్ల కంచెను తొలగించి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, కాశినాయన తహసీల్దార్ వెంకటసుబ్బయ్యకు ఆదేశాలు జారీచేశారు. వారు స్పందిస్తూ ఆక్రమణ భూమికి హద్దులు నిర్ణయించి ఆ భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డు నుపాతారు. హెచ్చరిక బోర్డును పాతినప్పటికి ఆక్రమణ దారులైన నరసింహారెడ్డి, అధికారులను ఖాతరు చేయకుండా ఆక్రమణ భూమిలో యధావిధిగా పంటలు సాగుచేస్తున్నారని టీడీపీ యువ నాయకుడు వేములకోట బాదుల్లా పేర్కొన్నారు. ఆక్రమణ భూమిలో ఎలాంటి పంటలు సాగుచేయకూడదని జిల్లాకలెక్టర్, ఆర్డీవో నిబంధనలు ఉన్నప్పటికీ వారు లెక్కచేయలేదని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆక్రమనదారుల నుంచి భూమిని స్వాధీనం చేసుకొని, చుట్టూ వున్న ముళ్ళకంచెను తొలగించి, నరసింహారెడ్డి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బాదుల్లా డిమాండ్ చేశారు.

# రైతుల అభ్యున్నతికే రైతన్న మీకోసం

## మెప్మా పిడి,మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** రైతుల అభ్యున్నతికే రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని మెప్మా పీడీ, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దిశానిర్దేశాల ప్రకారం రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధికి శాశ్వత మార్పు తీసుకురావడం లక్ష్యంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వెళ్లి రైతులకు వివరించారు. అన్నదాతకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలు నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పంచ సూత్రాలను ప్రతి రైతుకి కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించారు. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకట రమణయ్య, మండల వ్యవసాయ అధికారిని సుజనకుమారి, ఫోటో దిగితే పశు వైద్య అధికారిని జ్యోతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డిపల్లి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె,మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం బుస్సిరెడ్డిపల్లి గ్రామంలో ఈ రోజు "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని ఎం.పి.డి.ఓ, తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొని తమ సమస్యలు, అవసరాలు, అలాగే ప్రభుత్వ పథకాల అమలు సంబంధిత అంశాలపై వివరించారు. రైతుల వినతులను సంబంధిత అధికారుల సమక్షంలో స్వీకరించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతానికి పిలుపు



**తొండూరు మేజర్‌న్యూస్ :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా తొండూరు మండలంలో సోమవారం నుండి 03- 12- 2025 వరకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తొండూరు మండలం స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ గారు రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా బూచుపల్లి గ్రామం నీ సందర్శించి ఈ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి పలు సూచనలు చేస్తూ రైతు యొక్క సమస్యలను రైతు సేవ కేంద్రం సిబ్బందికి లేదా రైతన్న మీకోసం ప్రోగ్రాం లో ఉండే సచివాలయ సిబ్బందికి మీ యొక్క సమస్యలను చెప్పాలని రైతులకు తెలియజేశారు అలాగే ఈ ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేపట్టింది. 1. నీటి భద్రత 2. డిమాండ్ ఆధారిత పంటలు 3. అగ్రిటెక్ 4. ఫుడ్ ప్రాసెసింగ్ 5. ప్రభుత్వం నుండి మద్దతు ఇవే కాకుండా పాడి రైతులకు అండ మరియు పెట్టుబడులు పరిశ్రమలు ఈ అంశాల మీద రైతన్న మీకోసం ( సిబ్బంది) రైతులకు తెలియజేసి రైతుల నుండి సమస్యలను రికార్డ్ ఒక రికార్డు మైంటైన్ చేయాలని మండల వ్యవసాయ అధికారి కే రాజుగారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిని రమాదేవి గారు మరియు APO గారు, VRO గారు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, APCNF సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

## టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వేంపల్లె మండలం టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సోమవారం మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ షబ్బీర్, ఇతరత్రా టిడిపి శ్రేణులతో కలిసి అన్నదాత సుఖిభవ పథకం అమలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖిభవ కింద రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయబడిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం రైతులను పావులుగా వాడుకుని నమ్మించి మోసం చేసినట్లు ఆరోపించారు. సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం గుర్తింపు సాధించిందని, రైతుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు వేమాకుమార్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, నాయకులు డక్కారమేష్, జబిబుల్లా పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి శివాలయంలో పార్నపల్లి రోడ్డు నందు ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి పెయింట్ షాప్ కేశంరెడ్డి శివకుమార్ రెడ్డి దంపతులు మధ్యాహ్నం బిక్ష అయ్యప్ప స్వామికి ఏర్పాటు చేశారు. శివాలయంలోని అయ్యప్ప స్వామి గుడి దగ్గర గురు స్వామి టైలర్ శివారెడ్డి ఆధ్వర్యంలో శివకుమార్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# ఘనంగా క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు ప్రారంభం





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి దశ "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు" నవంబరు 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 కళాశాలల విద్యార్థి జట్లు పాల్గొన్నారు. బాస్కెట్ బాల్, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి క్రీడలు కళాశాల క్రీడా మైదానాలలో నిర్వహిస్తున్నారు. తొలిరోజు వివిధ కళాశాలల విద్యార్థి జట్ల మధ్య జరిగిన ఈ క్రీడలు మరియు ఆటలు పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి.

ఈ పోటీల నిర్వహణను అధ్యక్షులు డాక్టర్ జి. రామచంద్ర రావు, విద్యార్థి వ్యవహారాల డీన్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి, గౌరవ అతిధి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ. మణి విచ్చేశారు. ప్రత్యేక అతిథిగా కడప జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ గౌస్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక-మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక నాయకత్వ గుణాలు పెంపొందిస్తాయని, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో క్రీడాకారుల పాత్ర కూడా ఉందని తెలిపారు. గౌరవ అతిధిగా విచ్చేసిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి షేక్ గౌస్ భాషా మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన క్రీడా సదుపాయాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. సభాధ్యక్షులు విద్యార్థి వ్యవహారాల డీన్ జి. రామచంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, సమర్ధవంతంగా ఆడాలని అన్నారు.

ఈ పోటీల సమన్వయాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, యూనివర్సిటీ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరయ్యారు.

# రాష్ట్రంలో రైతులకి మళ్లీ మంచి రోజులు వచ్చాయి

## ప్రభలవీడులో అన్నదాత సుఖీభవ - రైతన్న మీకోసం కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి

**బి కోడూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయి అని టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరు మండలం ప్రభలవీడు పంచాయతీ, ప్రభలవీడు గ్రామంలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా టిడిపి ఇన్‌ఛార్జ్ శ్రీ రితేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోనిఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకొని నేరుగా వారితో మాట్లాడి, అన్నదాత సుఖీభవ నిధులు సకాలంలో మంజూరయ్యాయ లేక ఏవైనా సాంకేతిక సమస్యలు కానీ పరిపాలన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. రైతుల సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూస్తోంది అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయి, అని రితేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బి.కోడూరు మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మండల సొసైటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శేషారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి, రవీంద్రారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**కడపటౌన్ , మేజర్‌న్యూస్:** యు.పి.హెచ్.సి పాత కడప సచివాలయం మాసాపేట పరిధిలో గల హరిజనవాడలో ఫీవర్,లార్వా,షుగర్,బీపీ,లెప్రసీ సర్వేలో భాగంగా నీరు నిల్వలేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు వృద్ధిచెందకుండా వారానికి ఒకసారి నీరు నిల్వ ఉన్న తొట్లు, బానలు, కుండలు, ట్యాంకులు, కూలర్లు, ఫ్రిజ్ తదితరాల వాటిలో నీటిని తొలగించి అరబెట్టాలన్నారు. అలా చేయడం వలన గ్రుడ్డు లార్వా దశలోనే దోమలు వృద్ధిచెందకుండా అంటువ్యాదులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లు ప్రభలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మోహన్, ఏఎన్ఎం ప్రసన్నకుమారి, ఆశా కార్యకర్త గుడిమె పుష్పలత, స్థానికులు జయరాజు,మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 పోటీలు

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని 69వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు ద్వితీయ స్థానం ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు తృతీయ స్థానం ప్రకాశం జిల్లా జట్టు సాధించాయి. బాలికల విభాగంలో ప్రథమ




స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు,ద్వితీయ స్థానం ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు, తృతీయ స్థానం విజయనగరం జిల్లా జట్టు సాధించాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి పులివెందుల ఎంఈఓ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా D.S.D.O గౌస్ బాషా పులివెందుల ఎంఈఓ-2 రామానాయుడు వేముల ఎంఈఓ రామచంద్ర రెడ్డి టోర్నమెంట్ అబ్జర్వర్ రామకృష్ణ, రిటైర్డ్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ ప్రసాద్ రెడ్డి రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయుడు మరియు మానవతా చైర్మన్ కొండారెడ్డి కడప జిల్లా కార్యదర్శి విక్టర్ పాల్గొన్నారు. గవర్నమెంట్ కు ఆర్థిక సహాయం అందించినటువంటి యంగ్ మెన్స్ లిటరరీ అండ్ కల్చరల్ క్లబ్, సరస్వతి విలాస మందిరం క్లబ్ వారికి స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. చివరగా అబ్జర్వర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న బాల,బాలికల జట్లను ప్రకటించారు.

## వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వంకెల పెద్ద పోలిరెడ్డి



**గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు వెంకన్న పెద్దపోల్ రెడ్డివైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారని ఆయన తెలిపారు. పోలిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీకి కార్యకర్తగా పనిచేసిన సేవలను గుర్తించి వైఎస్ఆర్సిపి అధిష్టానం వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఈ పదవి పొందినందుకు సహకరించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి మేయర్ సురేష్ బాబు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా తదితర నాయకుల సహకారంతో పదవి లో నియమించారని ఆయన ధన్యవాదాలు తెలిపారు. సంయుక్త కార్యదర్శిగా నియమించినందుకు వైసిపి కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వారికి భరోసా కల్పించేందుకు తమ వంతు ఆ బాధ్యతగా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించినందుకు అభిమానులు కార్యకర్తలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఉయ్యాలవాడ జయంతి వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రథమ భారత స్వాతంత్య్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి నేతృత్వంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటుకు పదేళ్ల ముందే ఆంగ్లేయులు, ఈస్ట్ ఇండియా కంపెనీ దుష్టపాలనపై తిరుగుబాటు చేసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వీర మరణం పొందారన్నారు. ఆయన పోరాట పటిమ, వీరత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్టపాలనపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే భారతరత్న అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి, కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతిని నిర్వహించారు. రక్తదానం మహాదానమని, అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని మహిళ ఆవేదన



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని నారాయణ కళాశాల సమీపంలో నివాసముంటున్న అమరావతి అనే మహిళ తనకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ముగ్గురక్కలు, అన్న తమ్ముడు ఉన్నారు. నాకు వీరపునాయిని పల్లె మండలం గోనెమాకుల పల్లె గ్రామానికి చెందిన ప్రసాద్ రెడ్డితో 2007లో వివాహం చేశారు. నా భర్త వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా మానసికంగా ఆరోగ్యకరంగా సరిగా లేరు ఈ విషయాలన్నీ తెలిసినా కూడా నా కుటుంబ సభ్యులు ప్రసాద్ రెడ్డితో వివాహం జరిపించారు. నా భర్త కుటుంబానికి 30 ఎకరాల ఆస్తి ఉంది ఆస్తి కాజేయాలని. మా తమ్ముడు వివాహం జరిపించాడు. 2024 సంవత్సరంలో మాపైన మా కూతురు పైన దాడి చేస్తూ మమ్మల్ని గాయాలు పాలు చేసేవారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో కూడా కేసు ఇవ్వడం జరిగింది. పోలీసులు అధికారులు కానీ ఎవరూ నాకు న్యాయం చేయలేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని కోరుతున్నాను అన్నారు.

# ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధంగా వల్లూరు సచివాలయం

**సమయపాలన లేక సేవలు దెబ్బతింటున్నాయి**

**ప్రభుత్వ ముంగిట మంచి పేరు - కొందరు సిబ్బంది వల్ల చెడ్డ పేరు**

**డిజిటల్ అసిస్టెంట్ పై గతంలో హెచ్చరికలు వచ్చిన మార్పు లేదు**

**విచారణ వద్దు తక్షణం .. సస్పెండ్ చేయాలి - గ్రామ ప్రజల డిమాండ్**




**వల్లూరు మేజర్‌న్యూస్ :** ప్రజల వద్దకే పాలనను అందించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న సంకల్పంతో రాష్ట్ర సచివాలయ వ్యవస్థ ప్రజలకు దగ్గర చేస్తూ ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకుంటున్న తరుణంలో, వల్లూరు సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ భాగ్యవతి ప్రవర్తనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పారదర్శక సేవలు అందించాలని ఎంత శ్రమిస్తున్నా, ఉన్నతాధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ కఠినం చేస్తున్నా, ఇక్కడ మాత్రం ఒక ఉద్యోగి ప్రవర్తన వల్ల ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోపణల ప్రకారం, డిజిటల్ అసిస్టెంట్ భాగ్యవతి సచివాలయానికి సమయానికి హాజరుకాకపోవడం, ప్రజలతో దురుసుగా మాట్లాడడం, ముఖ్యమైన పత్రాల కోసం గంటల తరబడి వేచి ఉన్నా కూడా పనులు చేయకపోవడం, నేను చేస్తేనే మీ పని జరుగుతుంది, ఇది మీ ఇల్లు కాదు, ఎవరికైనా చెప్పుకోండి, నాకు ఎలాంటి భయం లేదు అంటూ ప్రజలపై విరుచుకుపడే పరిస్థితులు తరచూ వల్లూరు సచివాలయంలో జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇక ప్రజలకు అత్యవసరమైన ఇన్కమ్, కాస్ట్, రేషన్ వన్‌బి, స్టడీ సర్టిఫికెట్, ఎన్‌ఓసి వంటి సేవల కోసం సచివాలయంపై పూర్తిగా ఆధారపడాల్సి ఉంటున్నా, అక్కడ చేరుకున్న ప్రజలు ఒక రూపంలో అవమానానికి గురవుతున్నామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక పత్రం కోసం కూలీలు, ప్రైవేట్ ఉద్యోగస్తులు రోజంతా పని మానుకుని వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని, రోజూ వచ్చి రోజూ చెప్పులు అరిగే వరకు తిరగాల్సిన దుస్థితి నెలకొన్నదని స్పష్టంగా చెబుతున్నారు. గ్రామస్తుల వాదన ప్రకారం ఇది ఒక్కరోజు సమస్య కాదు, గతంలో కూడా రెండు మూడు సార్లు భాగ్యవతి ప్రవర్తనపై కంప్లైంట్లు మండల ఉన్నత అధికారులకు చేరాయని, అప్పుడు అధికారులే ఆమెను మందలించి, సరిగా పని చేయాలని హెచ్చరించారని, ఆమె కూడా క్షమాపణలు చెప్పినట్టు ప్రజలు పేర్కొంటున్నారు. అయితే హెచ్చరికల తర్వాత కూడా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఇక విచారణలు, హెచ్చరికలు ఉపయోగం లేదని, నేరుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు మన సీఎం గారు, మన ప్రభుత్వం ప్రజల కోసం ఇన్ని పథకాలు తెచ్చింది, ఉన్నతాధికారులు పర్యవేక్షణలో ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నారు, ప్రభుత్వం మంచి కోసం పని చేస్తోంది, కానీ సచివాలయంలో ఒకరి దురుసు ప్రవర్తన, ప్రజలను అవమానించే తీరు, పనులు ఆలస్యం చేయడం వంటివి ప్రభుత్వానికే చెడ్డపేరు తెస్తున్నాయి ఇది ఇక భరించలేము అంటూ, ఇంకా ప్రజలు మరో విషయం చెబుతున్నారు ఇలాంటి ప్రవర్తనకు సచివాలయంలో మరికొందరు సిబ్బందే సపోర్ట్ చేస్తున్నారు, అందుకే భాగ్యవతికి మరింత ధైర్యం వస్తోంది, ఈ వ్యవహారం వెంటనే ఆగాలంటే ఆమెను తక్షణం సస్పెండ్ చేస్తేనే భవిష్యత్తులో ఇలాంటి తప్పులు మళ్లీ పునరావృతం కావు అంటూ ప్రజలు చెప్పుకొచ్చారు,



మొత్తం మీద వల్లూరు ప్రజల ఏకగ్రీవ అభిప్రాయం ఒకటే ప్రభుత్వం ప్రజల కోసం శ్రమిస్తోంది, మంచి పేరు తెచ్చుకుంటోంది, కానీ కొంతమంది ఉద్యోగుల నిర్లక్ష్యం, అహంకారం, దురుసు ప్రవర్తన వల్ల ప్రజలకే ఇబ్బంది, ప్రభుత్వానికే చెడ్డపేరు వస్తోంది, అందుకే వెంటనే చర్యలు అవసరం డిజిటల్ అసిస్టెంట్ పై కఠినమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలంటూ ప్రజలు చెప్పుకొచ్చారు, ప్రజలు ఏవైనా పనుల పైన గవర్నమెంట్ ఆఫీసులు సచివాలయాలకు వెళితే గౌరవం ఇచ్చి కుర్చీ వేసి కూర్చోబెట్టి మీకు ఏం కావాలి మీ సమస్య ఏంటి మేము ఏం చేయాలి అంటూ అడిగి తెలుసుకుని ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత ఉందంటూ ప్రభుత్వం చెప్పుకొస్తుంది కానీ వల్లూరు గ్రామ సచివాలయంలో ప్రభుత్వానికి విరుద్ధంగా ప్రజలకు సేవలు అందించమంటుంది ఒక ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్, ఈ డిజిటల్ అసిస్టెంట్ పైన చర్యలు తీసుకుంటే మరొక సాట మరొక సచివాలయంలో ఎక్కడైనా కూడా రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు జరగకుండా పనిచేసేటట్లు అధికారులు ఉండేటట్లు ఈమె పైన చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు చెప్పుకొచ్చారు, ప్రజల వలన ప్రభుత్వం నుంచి జీతాలు అందుకుంటున్న ఇలాంటి సిబ్బంది పైన కఠినమైన చర్యలు తీసుకోవాలంటున్నారు వల్లూరు గ్రామ ప్రజలు, ఉన్నతాధికారులు డిజిటల్ అసిస్టెంట్ పైన ఏం చర్యలు తీసుకుంటారో చూడాలంటున్న గ్రామ ప్రజలు, ఉన్నతాధికారులు పట్టించుకోని ఇలాంటి వారిని సస్పెండ్ చేయాలంటూ కోరుతున్నారు.

# వాటర్ గ్రిడ్ పథకం పనులు త్వరగా పూర్తి చేయాలి

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవోకు వైఎస్ఆర్సిపి నాయకులు వినతి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం సంబంధించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు సోమవారం సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 480 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 2021సంవత్సరం జూన్ నెలలో 299 గ్రామాలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి తాగునీరు అందించాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ కింద వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందన్నారు. పనులు కూడా త్వరగా పూర్తిచేయాలని ఉద్దేశంతో మెగా ఇంజనీరింగ్ సంస్థకు పనులు అప్పగించడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి హయాంలో చెరవేగంగా వాటర్ గ్రిడ్ పనులు జరిగాయన్నారు ఈ పథకానికి కావలసిన ముఖ్యమైన భూసేకరణ లింగాల మండలం పార్నపల్లి వద్ద నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు అలాగే కావలసిన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ ఉపకేంద్రం పనులు దాదాపు 25 కిలోమీటర్ల విద్యుత్ లైన్ పనులు మొదటి దశలో శరవేగంగా పూర్తి చేసారన్నారు. రెండవ దశలో నియోజకవర్గంలో వాటర్ గ్రిడ్ పథకానికి అవసరమయ్యే 188 ఓవర్ హెడ్ ట్యాంకర్లకు . 18214 వాటర్ సంపులు గాను ఎనిమిది ఆరు ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు గాను ఆరు పది గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్స్ ఆరు అలాగే 7 గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ ట్యాంకర్ల గాను 4 మొత్తం 225 నిర్మాణ పనులకు 204ను ఆధ్యాత్మిక సాంకేత పరికరాలతో 90 శాతం పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు... 2024 లో ఒక్కసారి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో. అప్పటివరకు సక్రమంగా సాగిన పనులు నత్తనడకన సాగుతున్నాయి అన్నారు జగన్మోహన్ రెడ్డి హయాంలో 90% మేజర్ పనులు సుమారు 300 కోట్ల పనులు కాంట్రాక్టర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు 2024 జూన్ నెలలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంట్రాక్టర్కు ఫిబ్రవరిలో కోట్ల బిల్లులు విడుదల చేస్తే దాదాపు సంవత్సరం వరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిల్లులు మంజూరు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం కాలయాపన చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్కు రావలసిన బకాయిలు చెల్లించకుండా మిగిలిన పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క శాతం పనులు కూడా చేయకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి తయారయ్యిందన్నారు కేవలం



8 కోట్లు ఖర్చుపెడితే మిగిలిన పెండింగ్ పనులన్నీ పూర్తి అవ్వడం తో పాటు పూర్తిస్థాయిలో పులివెందుల మున్సిపాలిటీకి ప్రతి ఇంటికి తాగునీరు అందుతుందన్నారు. 299 గ్రామాలకు తాగునీరు అందించే బృహత్తర వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును పులివెందుల అర్బన్ ప్రాంతానికి నీటిని అందించే ప్రాజెక్టును చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగావ్యవ హరించకుండా నిర్లక్ష్యం వీడి సంపూర్తిగా పనులు పూర్తి చేసి పులివెందుల ప్రాంత ప్రజలకు అంకితం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కోరుతున్నామన్నారు నిర్లక్ష్యం వ్యవ హరించకుండా నిర్లక్ష్యం వీడి సంపూర్తిగా పనులు పూర్తి చేసి పులివెందుల ప్రాంత ప్రజలకు అంకితం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప కౌన్సిలర్ కోడి రమణ కిషోర్ భార్గవి . కనక వీరారెడ్డి చంద్రమౌళి. ఖాదర్, కార్తీక్ సంపత్ మల్లికార్జున, పద్మనాభ రెడ్డి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర పోరాటంలో ఒక మూర్తి భావించిన సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా సోమవారం రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్ లోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తక్కువ కాలమే పోరాటం చేసిన ఎంతో మంది స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేశారని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆ రోజుల్లో ఎవరూ సాహసించలేని చూపించలేని ధైర్యాన్ని ప్రదర్శించి భారతీయ స్వాతంత్ర పోరాటంలో ఒక మూర్తి భావించిన సమరయోధుడిగా ఎదిగి స్థిరచ్ఛాయిగా నిలిచారని వివరించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్. టి. డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన సమర శంఖం పూరించి తెలుగువారి పౌరుషాన్ని రుచి చూపించిన రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్పందన రాంప్రసాద్ రెడ్డి, టిటిడి మాజీ బోర్డు మెంబర్ మారుతి ప్రసాద్, కోట ఓబుల్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రుక్మానందరెడ్డి, ఏరువా లక్ష్మిరెడ్డి, బద్వేలు నాగమణి రెడ్డి, పద్మా వీరన్న, గురు మోహన్ రెడ్డి, బూతురు వెంకటరామిరెడ్డి, కొండారెడ్డి, మునిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ఎస్.వి.టైక్వాండో అకాడమీలో రెఫరీ శిక్షణ




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక గాంధీ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ అటోనమస్ కళాశాల లో ఎస్వీ టైక్వాండో అకాడమీ గ్రాండ్ మాస్టర్ అలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ అటానమస్ కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ సహకారంతో కర్ణాటక నుండి వచ్చిన అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్, కుకివోన్ సభ్యుడు వి.నారాయణ స్వామి, తిరుపతి జిల్లా నుంచి వచ్చిన గ్రాండ్ మాస్టర్ ఎ.నారాయణమూర్తి ఎస్వీ టైక్వాండో అకాడమీ విద్యార్థులు కి ప్రత్యేక టైక్వాండో రెఫరీ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ అలిశెట్టి శ్రీనివాసులు, అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ మరియు కుక్కివాన్ సభ్యుడు వి.నారాయణస్వామి, గ్రాండ్ మాస్టర్ ఎ.నారాయణ మూర్తి, అరకటవేముల పృధ్వీ నారాయణ, పర్లపాడు గౌరీ శంకర్, అంతర్జాతీయ ఛాంపియన్లు బెన్హార్ వరప్రసాద్, కల్లూరు రుద్ర సేన రెడ్డి, తదితర టైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రంను సద్వినియోగం చేసుకోండి - మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ఎర్రగుంట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రమును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధార్ కేంద్రం ను ఈనెల 28వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రతిరోజు 30 టోకన్ మాత్రమే జారీ చేస్తామని ఏ రోజుకు ఆరోజు టోకను కలిగిన వారూ ఆధార్ కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 28 తర్వాత అనువైన చోట ఆధార్ క్యాంప్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ డిమాండ్



కమలాపురం మేజర్‌న్యూస్ : నేటి నుండి అమల్లోకి వచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్ లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక కమలాపురంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ ఏరియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు తీవ్ర నష్టం కల్పించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్లు నేడు అమల్లోకి వచ్చాయి. వీటిలో కోడ్ ఆన్ వేజెస్ (2019), ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ (2020), కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ(2020), ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండీషన్స్ కోడ్(2020) ఉన్నాయి. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీటిని తీసుకొచ్చింది. ఈ లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు ఏఐటీయూసీ కమలాపురం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పి చంద్రశేఖర్ డి రాణి లు మాట్లాడుతూ కార్మిక వర్గం గత ఆ ఐదు సంవత్సరాల నుంచి అలుపెరిగిన పోరాటాలు సాగిస్తున్న, కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం సరైనది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్పొరేట్ యాజమాన్యాలు చెప్పింది వేదం కానున్నది. కార్మిక సంస్కరణల పేరుతో కార్మిక హక్కులపై కోతపడుతుంది. మహిళా కార్మికులను నైట్ షిఫ్ట్ లు పని చేయించడం వల్ల వారికి భద్రత కరువు అవుతుంది. పని గంటల పెంపు వల్ల ఇండస్ట్రీలలో కర్మాగారంలో పనిచేసే కార్మికులు తీవ్ర అలసటకు గురై, అనారోగ్యానికి గురి అవుతారు. ఈ లేబర్ కోడ్లు అమలువైతే కార్మికుల జీవితాలు, జీవనోపాధి ని చంపేయడమే అవుతుంది. కార్పొరేట్లు, పెట్టుబడిదారుల చేతుల్లోకి కార్మిక వ్యవస్థ వెళుతుంది. అందుకని ఈ నాలుగు లేపల కోడ్లను వెంటనే రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యవర్గ సభ్యులు అమ్ములు మంజుల శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి పల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమం

బి కోడూర్ మేజర్‌న్యూస్ : బద్వేల్ మండలం తిరువెంగళాపురం పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామంలో సోమవారంనిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొన్న బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి రైతులతో నేరుగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు అందాయా? ఇంకా ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా? ప్రభుత్వం అందజేస్తున్న రైతు పథకాల ప్రయోజనాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై ప్రత్యక్షంగా స్పందనలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వ్యవసాయ రంగంలో సమూల మార్పు దిశగా కూటమి ప్రభుత్వం దృఢంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతు పై భారం తగ్గించి, సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహకారం అనే పంచసూత్రాల ద్వారా రైతుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ లక్ష్యాల అమల్లో భాగంగానే 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభించామని, భవిష్యత్‌లో కూడా రైతుల సమస్యలను ఇంటింటికి వెళ్లి తెలుసుకుని పరిష్కారాలు అందించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో APRDC స్టేట్ డైరెక్టర్ సాధన కారి రంతు గారు బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బసి రెడ్డి రవికుమార్ రెడ్డి గారు (TVS రవి), LSP చైర్మన్ రమణారెడ్డి గారు, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా గారు వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీందర్ రెడ్డి గారు బద్వేల్ పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డిగారు, కాశినాయన మండలం సొసైటీ అధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి గారు పోరుమామిళ్ల మండలం సొసైటీ అధ్యక్షుడు కల్లూరు కృష్ణారెడ్డి గారు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు గారు పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# "డాక్టర్ తవ్వా"కు సముచిత స్థానం : ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప టౌన్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు, రాయలసీమ కథా సాహిత్య పరిశోధకులు, జీవిత చరిత్రల రచనాదురంధరుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య చేసిన సేవలను గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం హర్షనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. సోమవారం వైయస్సార్ కడప జిల్లా రచనల సంఘం ఆధ్వర్యంలో తవ్వాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మొదటినుండి. డా.తవ్వా వెంకటయ్య వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీకి చేస్తున్నకృషి ప్రశంసనీయమని,అప్పట్లో తన ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులుగా నియమించారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి తర్వాత తన పదవీకాలం ముగియకుండానే పార్టీ కోసం నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేశారని, దీనివల్ల తవ్వాకు పార్టీ పట్ల ఉన్న చిత్తశుద్ధి అవగతం అవుతుందన్నారు. తవ్వా వెంకటయ్య , వైయస్ జగన్మోహన్ రెడ్డి జీవిత చరిత్రను రాసి తన సొంత ఖర్చులతో ముద్రించారన్నారు. అలాగే వైయస్ అవినాష్‌రెడ్డిపై పాట రాసి ,తానే స్వయంగా పాడి విడుదలచేశారన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కి, మైదుకూరు నియోజకవర్గ మాజీశాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, తవ్వా వెంకటయ్య, మూగల రాజేష్, మేడిగ ఆల్‌ఫ్రైడ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సలహాలు లేనిదే మందులు వాడటం ప్రమాదకరం : తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్



బి కోడూరు మేజర్‌న్యూస్ : డాక్టర్ సలహాలు లేనిదే మందులు వాడటం వలన ప్రమాదకరం అని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. చిన్నచిన్న జబ్బులకు ఎక్కువ మోతాదులో యాంటీబయటిక్ మందులను వాడటం ,అలాగే వైద్యుడు అనుమతి లేకుండా తీసుకున్నట్లయితే ప్రమాదకరమని మండలంలో సోమవారం తిమ్మరాజు పల్లె పాఠశాలలో ప్రపంచ ఏమర్ అవగాహన వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, మన శరీరంలో కూడా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ మందులు త్వరగా బాగవ్వాలని స్వంతంగా వాడినట్లయితే, మన శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, అనారోగ్యంకలుగుతుందన్నారు .జలుబుకు సిరప్ ను స్వంతంగా వాడకూడదన్నారు. వ్యాధిని బట్టి వైద్యుడు మందులను రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం నారాయణమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప నగరంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన శాఖాధికారులతో మాట్లాడి. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ , ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి , డెప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శైలజ , హెల్త్ ఆఫీసర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష 60 వేలతో ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరు



కాశినాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని గొంటువారిపల్లి, బాలాయపల్లి గ్రామాలలో లక్ష్యా 50వేల రూపాయలతో ఆవాస్ యోజన పథకం కింద పక్కా గృహాలు మంజూరు చేసేందుకు సచివాలయ పంచాయతీ సెక్రటరీ అశోక్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాలకొల్లు ఈశ్వర్‌రెడ్డి, ముంతా తుఫాన్‌లో పడిపోయిన కుటుంబాలను సందర్శించి 20కుటుంబాలను గుర్తించారు. సొంత స్థలం ఉండి ఇండ్లు కట్టించుకుంటాము అనేవారు భార్యాభర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆదాయ, కులం సర్టిఫికెట్, ఉపాధి హామీ పుస్తకం, ఇంటి అనుబంధఫారం తయారుచేసుకొని సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## పంచ సూత్రాలపై అవగాహన కల్పించడమే రైతన్న మీకోసం



చాపాడు మేజర్‌న్యూస్ : పంచ సూత్రాలపై రైతన్నకు అవగాహన కల్పించడం కోసమే రైతన్న మీకోసం కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయాధికారిని దేవి పద్మలత తెలిపారు. మొట్టమొదటి రోజైన సోమవారం చాపాడు మండల పరిధిలోని 14 రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు సచివాలయ సిబ్బంది కలిసి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి గౌరవ ముఖ్యమంత్రి పంచ సూత్రాలుబినీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలను పండించడం, వ్యవసాయంలో అగ్రి టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, రైతులు తాము పండించే పంటలకు విలువ పెంచేలా ఫుడ్ ప్రాసెసింగ్ వైపు అడుగులు వేయడం, వీటికి తోడ్పాటుగా ప్రభుత్వం నుంచి మద్దతుగా అన్నదాత సుఖీభవ మరియు పిఎన్ కిసాన్ పథకాల ద్వారా రైతులకు సహాయం అందించడం వంటి ఐదు పంచ సూత్రాల గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. వీటితోపాటు పాడి రైతులకు అండగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. రైతులందరికీ APAIMS App ఉపయోగం గురించి వివరిస్తూ దాన్ని డౌన్లోడ్ చేసి దాని వాడకం గురించి తెలియజేయడం జరిగింది. చాపాడు రెవెన్యూ గ్రామం సీతారామపురంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు సాయితేజ,వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుప్రజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మహేష్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, సొసైటీ బ్యాంకు మెంబెర్ సుదర్శన్, నారపురెడ్డి, కోటయ్య పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధులు, తెలుగు తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటీష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన మహా గొప్ప వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి అన్నారు.జిల్లా మహిళా అధ్యక్షురాలు కందుల వాసంతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఉన్న స్వాతంత్ర సమరయోధులు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, కందుల వాసంతి రెడ్డి లు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి, వారికి మూడు చెరువుల నీళ్లు తాగించిన, స్వాతంత్ర-సమరయోధులు, తెలుగు తొలి విప్లవవీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. తొలిస్వాతంత్ర్య ఉద్యమానికి 100సంవత్సరాల ముందే దేశస్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. ఈయన 1800 సంవత్సరం నవంబర్ 24వ తేదీన కర్నూలు జిల్లా కోయిలకుంట్లలో పెద్ద మల్లారెడ్డి దంపతులకు జన్మించారు.1847 ఫిబ్రవరి 22వ తేదీన జిల్లేటి వద్ద బహిరంగంగా నరసిం హారెడ్డిని ఉరి తీసింది బ్రిటీష్ ప్ర భుత్వం అనివారు ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్రం కోసం పోరాడే విప్లవకారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా 1877 వరకు ఉయ్యాలవాడ. నరసింహారెడ్డి తలని కోయిలకుంట్ల కోటలో ఊరి కొయ్యకు వేలాడదీశారని వారు గుర్తుచేశారు. అలాంటి గొప్ప విప్లవకారుని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల ఉప మండల అధ్యక్షులు అసం దస్తగిరిరెడ్డి, రెడ్డి, రేనాటి సంఘము కోశాధికారి కోట ఓబుల్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు ఆర్య రమణారెడ్డి, మల్లెల దశరథరామిరెడ్డి,సి. మాధవరెడ్డి, భూమిరెడ్డి పల్లె రామకృష్ణారెడ్డి, యన్. రామ గోవిందరెడ్డి, కర్నాటి నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మైదుకూరు డిఎస్పిని కలిసిన కలసపాడు ఎస్పీజి చర్చి కమిటీ సభ్యులు



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138వ వార్షికోత్సవమునకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ను తిరునాళ్ళకు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతిష్ఠ పండుగకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు మరియు సన్మానించారు.చర్చి గురువులు రెవరెండ్.మద్దెల.ఆనంద్ కుమార్ చర్చి కమటీ సభ్యులు బత్తుల కిషోర్,పల్లవోలు కమలాకర్ మరియు కారు జె ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వమే శాస్త్రీయ చైతన్యానికి ఆధారం

### జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో విజేతలకు పత్రాలు ప్రదానం



కడప మేజర్‌న్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు, జిల్లా అధ్యక్షులు సమీర్ బాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంటిమిట్ట ఎంఈఓ%-%2 బ్రహ్మం, వై.వీ.యూ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు కృష్ణారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, విజ్ఞానం అనేది ప్రశ్నించే ధైర్యంతో మొదలవుతుందని, ఈ వేదిక పిల్లల్లో అన్వేషణాస్ఫూర్తిని పెంపొందిస్తున్నదని వారు పేర్కొన్నారు, జెవివి చేస్తున్న సేవ అభినందనీయం అని అభిప్రాయపడ్డారు, తరువాత జెవివి జిల్లా అధ్యక్షులు సమీర్ బాష, ప్రధాన కార్యదర్శి శివరాం విజేతలను ప్రకటించారు, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రొద్దుటూరులోని ఎస్.పి.సి. ఎన్.ఎం హై స్కూల్ విద్యార్థులు యం. సాయి దీక్షిత, వై. ప్రణీత్ రెడ్డి, వి. నరసింహ విజేతలయ్యారు, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో కడపలోని శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు హర్షిత్ సాయి, రిషిత, రామ్ చరణ్ రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపికయ్యారు, రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ 21, 22, 23 తేదీల్లో కాకినాడలో జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు, ఇస్రోశాస్త్రవేత్తలతో విద్యార్థులకు ముఖాముఖి కార్యక్రమాలు, ఇంటరాక్షన్ సెషన్లు ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయని పేర్కొన్నారు, అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు, పుస్తకాలు ప్రదానం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జెవివి రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రాహుల్, జెవివి గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐదు మంది జూదరులు అరెస్ట్

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర అది సోమవారం కంప చెట్ల వద్ద మంగతాయి అను జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేస్ది వారి వద్ద నుండి 2,150/- రూపాయల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి తెలిపారు.

## ఘనంగా బర్సీ మహోత్సవం



కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దర్గా-ఏ-గఫారియాలో దర్గా పీఠాధిపతి, సజ్జాదే నషీన్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వర్యంలో బర్సీ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండు సమీపంలోని గంధం ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన చాందినిని ఊరేగింపుగా దర్గా వరకు తీసుకువచ్చారు, బాణా సంచా పేల్చడం, డప్పు వాయిద్యాల మధ్య యువకులు వివిధ రకాల నృత్యాలు చేసి భక్తులను ఆకట్టుకున్నారు, దర్గా చేరిన అనంతరం భక్తులు పీఠాధిపతి ఆధ్వర్యంలో స్వామి వారి మజార్లపై పూల చాదర్ సమర్పించి గంధం ఎక్కించారు, ప్రత్యేక పతేహ కార్యక్రమం నిర్వహించబడిన తర్వాత, పీఠాధిపతి భక్తులందరికీ గంధం పంపిణీ చేశారు, నిర్వాహకులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం కూడా ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో పీఠాధిపతి సోదరులు దస్తగిరి స్వామి, మౌలానా స్వామి, గౌస్పక్, జియా, దర్గా ఏ-గఫారియా కన్వీనర్ ఇస్మాయిల్, సర్ఫరాజ్, మత పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

## రైతుల సమస్యలను గాలికి వదిలేసిన కూటమి సర్కార్

### ప్రజాదర్బార్‌లో కడప ఎంపీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని భాకరాపురం సమీ పంలో ఉన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసంలోనీ ప్రజాదర్బార్‌లో మాట్లా డుతూ రాష్ట్రంలోని రైతులు సమస్యలు పట్టించుకోకుండా కూటమి సర్కార్ రైతు లను గాలికి వదిలేసిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆయన నివాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజల పట్ల రైతుల పట్ల చంద్రబాబునాయుడు కు చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలోని అరటి రైతులు చీని రైతులు గిట్టుబాట్లు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యల ను దృష్టిలో ఉంచుకొని రైతు లకు న్యాయం జరిగే విధంగా కూటమి సర్కార్ చర్యలు తీసుకోవాలని వైఎస్ ఆర్సిపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామ న్నారు. అనంతరం ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను స్వీకరించి వాటిని పరిష్క రించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## మండల వ్యాప్తంగా రైతన్న-మీకోసం కార్యక్రమం ప్రారంభం




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలో "రైతన్న – మీకోసం" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం నవంబర్ 24 నుండి 29 వరకు మండ లంలోని అన్ని గ్రామాల్లో కొనసాగనుంది. చిన్నమ్మాచుపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా సంయుక్త సంచాలకులు బి.చంద్ర నాయక్ హాజరై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువుల విని యోగాన్ని పెంచాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లబ్ధి పొందని రైతులు తమ వివరాలను గ్రామ వ్యవ సాయ సహాయకులను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుల మొబైల్ ఫోన్లలో ఏపిఏఐఎంఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తూ దాని ప్రాధాన్యతను వివరించారు. ఇందులో రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరలు, వాతావరణ హెచ్చరికలు, పురుగుల బెడద సమాచారం నివారణ, అధికారుల సంప్రదింపు నంబర్లు తదితర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా య అధికారి కె.శ్రీదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు రెడ్డి నాగేశ్వరి, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అంతేకాకుండా చెన్నూరులో జరిగిన కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సరస్వతి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ మా బాధ్యత




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు గ్రామంలో సోమవారం హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ పోలీసుల ఆధ్వర్యంలో మీ రక్షణ–మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వ హించారు. మహిళల భద్రతపై వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా పరి ష్కరించుకోవాలో వాటి గురించి అవగాహన కల్పించమన్నారు. ఏవైనా సమస్య వస్తే 112,181,1098 నెంబర్లకు కాల్ చేస్తే వెంటనే మీ వద్ద పోలీసులు ఉంటారన్నారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఘనంగా 78వ ఎన్‌సిసి ఫ్లాగ్ డే

### ఎన్‌సిసిలో మా విద్యార్థుల విజయాలు కళాశాలకు గర్వకారణం – ప్రిన్సిపల్ సలీం భాషా

**కడప, మేజర్‌న్యూస్ :** కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో 78వ ఎన్‌సీసీ ఫ్లాగ్‌డే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా ప్రధాన అతిథిగా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తమ కళాశాలలో ఎన్సీసీ యూనిట్ 150 మంది విద్యార్థులతో చురుకుగా కొనసాగుతున్నదని తెలిపారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు కళాశాల విడిచిపోతుండటంతో, కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్నవారిని వివిధ పరీక్షల ద్వారా ఎన్సీసీలో ఎంపిక చేస్తున్నామని వివరించారు, తమ కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక కార్యక్రమాల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరుస్తున్నారని ఆయన గర్వంగా ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ సందర్భాల్లో నిర్వహించే పరేడ్‌లలో పాల్గొని ఉత్తమ అవార్డులు సాధించడం, అలాగే జిల్లా, రాష్ట్ర స్థాయి మాత్రమే కాకుండా ఢిల్లీలో జరిగే జాతీయ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కూడా కళాశాల క్యాడెట్లు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల తమ కళాశాల క్యాడెట్లు రాజస్థాన్‌లో జరిగిన పది రోజుల ఎడారి సఫారీలో పాల్గొనడమే కాకుండా, ప్రస్తుతం క్యాడెట్ హర్షిత ఢిల్లీలో ఆర్‌డీ పరేడ్ శిక్షణలో ఉన్నదని ఇది కళాశాల గర్వనీయమైన విజయమని అన్నారు, ఎన్సీసీ శిక్షణ విద్యార్థుల్లో ధైర్యం, క్రమశిక్షణ, సంకల్పబలం పెంపొందిస్తుందని, జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాల్‌ను ఎదుర్కొనే



సామర్థ్యం కలుగుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు, డిగ్రీ పూర్తయిన తర్వాత స్వతంత్రంగా నిలబడే శక్తి, సమాజానికి సేవ చేసే తత్త్వం ఎన్సీసీ విద్యార్థులకు ప్రత్యేకత అని అభినందించారు, చివరగా ఎన్సీసీ క్యాడెట్లు సాంప్రదాయ కళాకార్యక్రమాలు, పిరమిడ్ మరియు ఇతర అద్భుత ప్రదర్శనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఎన్సీసీ అధికారి డాక్టర్ స్వరూప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి. శచీదేవి, డాక్టర్ కృష్ణవేణి, హిమకుమారి పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు



**కడప క్రైమ్, మెజర్‌న్యూస్:** కడప జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో పోలీసు అధికారులు అలసత్వం వహించరాదని జిల్లా ఎస్పీ నచికేతి విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారు లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 71 ఫిర్యాదు లు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ , ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువు లోపు వాటిని పరిష్కరిం చాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బాలస్వామి రెడ్డి డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### ఆర్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఓబులేసు యాదవ్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రాం తంలో పారిశ్రామిక, విద్య, వైద్య ఉద్యోగాల సాధనకు ఈనెల 30న కడపలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి లని కలిసి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణంతో ఈ ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కానీ పాలకులు హామీలతోనే కాలం గడిపేస్తున్నారని మండిపడ్డారు. అలాగే రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీలు పిపిపి విధానం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకీ అప్పజెప్పేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. బ్రాడ్ గేజ్ కొత్త రైలు మార్గంపై నిర్లక్ష్యం కారణంగా పనులు జరగలేదన్నారు. వీటిపై చర్చించి సాధన దిశగా అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, శివ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న - మీకోసం కార్యక్రమం రైతులకు వరం లాంటిది

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం అన్నలూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న – మీకోసం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ పాల్గొన్నారు. అనంతరం జేఏఏ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ అమలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎగరాకు సాధ్యమైనంత వరకు సాగునీటిని అందించే దిశగా ప్రాజెక్టులు చేపడుతున్నామని , మారుతున్న కాలానికి అనుగుణంగా మనం సాగు చేసే పంటలు డిమాండ్ ఆధారిత పంటలైన రాగులు ,జొన్నలు మరియు కొర్రలు వంటి చిరుధాన్యాలకు డిమాండ్ బాగా ఉందని రైతులు వాటిని సాగుచేసే దిశలో ఆలోచించాలని సూచించారు. టెక్నాలజీ పరంగా ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి వచ్చే సేవలు అందించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో భాగంగా యూనిక్ ఐడీలను నమోదు చేయాలని ఎవరైనా చేయించుకోని వారు ఉంటే మీ సమీపంలోని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి చేయించుకోగలరని సూచించారు. ఇకనుంచి ప్రభుత్వం వారు చేపట్టే ఏ పథకం అయినా ఈ ఫార్మర్ మినిస్ట్రీ యూనిక్ ఐడిల ద్వారానే చేస్తారని తెలియజేయడం జరిగింది. రైతులకు సాగు చేసిన పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీని కోసం ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఆమోదం కొరకు రెడీగా ఉన్నాయని తెలియజేశారు. ఇందులో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం క్రింద అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ రెండు విడుదల్లో ఒక్కొక్కరికి 14వేల చొప్పున 46 లక్షల 86వేల 838 మంది రైతు కుటుంబాలకు మొత్తం 6,310 కోట్లు ఇచ్చామని అలాగే ప్రకృతి ద్వారా నష్టపోయిన రైతులకు ఉపశమనంగా ప్రధాన పంటలకు సుమారు 8వేల రూపాయాల వరకు నష్టపరిహాన్ని ప్రత్యేకంగా పెంచామని. అలాగే అప్పటి మార్కెట్ ధరను బట్టి ప్రభుత్వం ఎప్పటికప్పుడుకి తగు చర్యలు తీసుకుంటూ మద్దతు ధర గురించి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి, మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఈ. బాల గంగాధర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి రాజసింహ నరేంద్ర, సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం

**మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శానిటేషన్ కార్యదర్శులతో సోమవారం మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డిసమీక్ష సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించారు. అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మునిసిపల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో శానిటేషన్ అధికారులు శానిటేషన్ వల్ల వార్డులోని ప్రజలు ఇబ్బందులకు గురి కాకూడదని తమ సిబ్బందితో పర్యవేచించి ఎప్పటికప్పుడు శానిటేషన్ సమస్య లేకుండా పరిష్కరించాలన్నారు. డోర్ టు డోర్ కలెక్షన్ తో పాటు ఎక్కడా కూడా శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు శానిటేషన్ సెక్రటరీ లు వార్డులలో తిరుగుతూ ఉండాలని విధుల్లో అలసత్వం వహించరాదని తెలిపారు .D&O ట్రేడ్ లైసెన్స్ ప్రతి షాప్ కు తప్పక ఉండేలా షాపు య జమానులకు వివరిస్తూ లైసెన్సులు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు.

## అధిక దిగుబడి నిచ్చే పంటలను ఎంచుకోవాలి

**ఏడీఏ నరసింహారెడ్డి, సరస్వతి**



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా అధిక దిగుబడించే పంటలను పండించుకోవాలని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని చదిపిరాల సచివాలయ పరిధిలో రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి సరస్వతి అధ్యక్షతన రైతన్న మీకోసం అను కార్యక్రమని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఇందులో ప్రతి రైతు కుటుంబాన్ని దర్శించి వారికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా ప్రతి స్కీమ్ ను వివరించి వివరించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తున్నామన్నారు మరియు సాగు పద్ధతుల్లో తీసుకోవలసిన చర్యలను రసాయనిక ఎరుపు ఎరువులు మరియు పురుగుమందుల వాడకాన్ని తగ్గించుటకు మరియు అధిక దిగుబడులు సాధించుటకు తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరించడం జరుగుతుందనారు . రైతుల వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఏపీ ఏఐఎంఎస్ యాప్ను డౌన్లోడ్ చేసి అగ్రి టెక్నాలజీని రైతులకి వివరించడం జరుగుతుందనారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులను మార్చుకోవాలని అధిక దిగుబడిలను ఇచ్చే పంటలను, చిరుధాన్యా లైన రాగులు సజ్జలు, జొన్నలు, కొర్రలు సాగు శాతం పెంచుకోవాలన్నారు అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని రైతులకు తెలియజేయుటకు ప్రతి గ్రామంలోని రైతు ఇంటికి రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు వ్యవసాయ శాఖ వాటి అనుబంధ శాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగిందనారు . ఈ కార్యక్రమము శనివారము వరకు మన మండలంలోని ప్రతి గ్రామము ప్రతి పల్లె ప్రతి రైతు కుటుంబాన్ని సందర్శింస్తమన్నారు వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించడం జరుగుతుందనారు. పంట సాగుకు టెక్నాలజీ ద్వారా అగ్రి టెక్నో ప్రోత్సహించడానికి కావలసిన పద్ధతులను రైతులకు వివరించడం జరుగుతుందనారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి , సెక్రటరీ వరప్రసాద్ రెడ్డి , అగ్రికల్చర్ టి ఏ నాగభూషణ్ రెడ్డి , ఎంపీడీవో కెజియా , గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనారు

# రైతన్నా మీకోసం ద్వారా రైతుల వద్దకు వ్యవసాయ శాఖ సిబ్బంది

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అన్ని గ్రామ సచివాలయలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా లింగాల మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రెడ్డి మండల వ్యవసాయ అధికారి రమేష్, ఎంపిడిఓ శ్రీనివాస రెడ్డి, మండల పశు వైద్య అధికారి మంగేష్, పంచాయతీ రాజ్ ఏఈ మనోహర్ రెడ్డి పాల్గొని లింగాల గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతాంగాని లాభాల బాట నడిపించి దిశగా వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర జిఎస్డిపిలో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే దిశగా స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదాయం 55 లక్షలు గా చేయాలని ప్రభుత్వా లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 10 శాతం వృద్ధిరేటు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఇందులో భాగంగా లింగాల మండలంలో సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రైతు కుటుంబాన్ని వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు సచివాల సిబ్బంది డోర్ టు డోర్ క్యాంప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మేలు చేకూర్చే వివిధ రకాల పథకాలు కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించడం జరుగుతుంది. అదేవిధంగా రైతాంగానికి ఉన్న సమస్యలను తెలుసుకొని అందుకు అనుగుణంగా పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రానున్న కాలంలో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పథకాలను రైతాంగానికి అందే విధంగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు విధానాలతో కార్యచరణను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు



అగ్రిటెక్ మరియు ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర మరియు పోటు ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చే వివిధ రకాల పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే దిశగా వ్యవసాయ విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపట్టనుంది. అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతులకు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని లబ్ధి చేరని రైతులు లబ్ధి చేకూరని ఎడల మా దృష్టికి తీసుకురావాలని రైతును ఉద్దేశించి వారు తెలిపారు. అలాగే కోమన్నూతల ఆర్ బి కే సిబ్బంది ఏఈఓ హరి శిల్ప రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో రైతులకు దిశా నిర్దేశం నిర్వహించారు. అదేవిధంగా గుణకన పల్లె కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించిందని దీని ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులను రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించే దిశగా మద్దతు ధరను సద్వినియోగం చేసుకొని రైతాంగం అధిక దిగుబడి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరిత ఆలోచనలతో యువత వైద్య విద్యకు దూరం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని బాగరాపురం సమీపంలో ఉన్న వైయస్ అవినాష్ రెడ్డి నివాసంలో ప్రజా దర్బార్ లో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం, కుట్రపూరిత ఆలోచనల కారణంగా వేలాది మంది ఆంధ్రప్రదేశ్ యువత వైద్య విద్యకు దూరం అవుతున్నారు. దీనికి ఉదాహరణ గా కడప జిల్లా ప్రాంతానికి చెందిన గాజుల చరణ్ సాయి అనే విద్యార్థి నీట్ పరీక్ష ను 470 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది , కానీ ఎస్వీ యూనివర్సిటీ పరిధి లో ఎంబీబీఎస్ అడ్మిషన్ కు 471 మార్కుల వరకు కటాఫ్ తో ఆగిపోవడం జరిగింది ..కేవలం ఒకే ఒక్క మార్కు తో ఈ విద్యార్థి వైద్య విద్యను అభ్యసించే అవకాశం కోల్పోవడం జరిగింది. పులివెందుల వైద్యకళాశాల కు NMC నిర్ణయించిన 50 సీట్లు కానీ, పాడేరు వైద్య కళాశాల కు నిర్ణయించిన 50 సీట్ల ను కొనసాగించడం కానీ లేదా జగన్ మోహన్ రెడ్డి గారు నిర్మించిన కాలేజ్ లలో ఎంబీబీఎస్ సీట్ల కోసం NMC కి దరఖాస్తు చేసి వుంటే ఈ రోజు వేలాది మంది విద్యార్థుల కల ,వారి తల్లితండ్రుల ఆశయం నెరవేరడం జరిగేది. ఇలాంటి వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్ ను అంధకారం లోకి నెట్టి ఈ కూటమి ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అన్నారు.

## ఏఎఫ్ఎస్ ఇండియా జాతీయ మీట్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్




**కడప మేజర్‌న్యూస్ :** తెలంగాణలోని హుమ్నాబాద్‌లోని మాణిక్ నగర్‌లోని ది మాణిక్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన 7వ AFS ఇండియా సభ్య పాఠశాలల జాతీయ మీట్‌లో కడపలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గర్వంగా పాల్గొని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కడప రెండవ స్థానం దక్కించుకోవడంలో ఆర్ట్ టీచర్ మల్లయ్య ఏ ఎఫ్ ఎస్ కోఆర్డినేటర్ సయ్యద్ జాకీర్యాలకు ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం "సంస్కృతిని వారధి చేయడం భవిష్యత్తును నిర్మించడం" అనే అంశంపై భారతదేశం అంతటా 69 పాఠశాలలను ఒకచోట చేర్చింది. "గ్రామీణ మార్పు కోసం యువత" అనే అంశం పై 69 పాఠశాలలతో పోటీపడి, ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప 2వ స్థానాన్ని దక్కించుకుందని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. మా ప్రతిభావంతులైన విద్యార్థులు సి. కృతిక్ రెడ్డి, పి. ఫాల్గుణ తేజ, ఐ. అశోక్ కుమార్ రెడ్డి, షేక్ షోయబ్ హుస్సేన్ వారి కృషి ఈ అద్భుతమైన విజయం ప్రిన్సిపాల్ అమిత్ సింగ్ దార్శనిక నాయకత్వంలో మార్గదర్శకత్వం మద్దతు ఈ కార్యక్రమంలో పాఠశాల విజయంలో కీలక పాత్ర పోషించాయన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ పనులు ప్రారంభం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని సింగరాయపల్లి గ్రామంలో సుమారు 4,95,000 రూపాయల జేజేఎం నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ పనులను ప్రారంభించామని ఎంపీడీవో మహబూబ్ బి అన్నారు. సోమవారం ఉదయం సింగరాయపల్లి గ్రామంలో జరుగుతున్న మేనరల్ వాటర్ ప్లాంట్ పనులను పరిశీలించేందుకు ఆకస్మికంగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ రాము వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్ వల్ల గ్రామంలో ఇంటింటికి మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వారు కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ సరైన సమయానికి పనులను పూర్తి చేసి మినరల్ వాటర్ గ్రామ ప్రజలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కిరణ్ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం
25 నవంబర్ 2025

# కడప జోన్ ముఖ్య సమావేశంలో కార్మిక సమస్యలపై దృష్టి

## నూతన జిల్లా కమిటీని అధికారికంగా పరిచయం



**కడప మేజర్‌న్యూస్ :** ఎచె జి 3045 కడప జోన్ కార్యాలయంలో ఇటీవల ముఖ్య సమావేశం నిర్వహించి, కార్మికుల హక్కులు, సమస్యలపై చర్చించబడింది, సమావేశంలో సిఈ & ఎసీ లకు కార్మిక సమస్యల ముఖ్య అంశాలు నియామకాలు, సర్వీసింగ్ సెంటర్ ఆరియర్స్, మిగతా సమస్యలపై వివరంగా తెలియజేయడం జరిగింది, సిఈ కారుణ్య సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకునే హామీ ఇచ్చారు, అదేవేళ నూతనంగా ఎన్నికైన ఎచె జి 3045 జిల్లా కమిటీని అధికారికంగా పరిచయం చేశారు, కొత్త కమిటీ అధికారులుగా టీ.సుబ్బరాయుడు అధ్యక్షుడు, శివ నాగేందర్‌రెడ్డి జనరల్ సెక్రటరీ, రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్, హరిప్రసాద్ అదిషనల్ సెక్రటరీ, ఎం. రాజశేఖర్ కోఆర్డినేటర్, వై. రాజేష్ వైస్ ప్రెసిడెంట్, జి.వి.రమణ, ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు, కార్మికుల సంక్షేమం కోసం కొత్తకమిటీ ముందుకు వస్తుందని సమావేశంలో తెలియజేయబడింది.

# రావులపల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రావులపల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని నాగర్చున, ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి నాగార్చున మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టారన్నారు. నాగసానిపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అగ్రికల్చర్ జెడిఎ చంద్రనాయక్ సందర్శించి రైతులకు పంచ సూత్రాల నుంచి గురించారు.అనంతరం ఏడిఏ మాధవి,ఏవో నాగర్చున మండలంలో వర్షాలకు పడిపోయిన వరి, పత్తి పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి నాగర్చున, హార్టికల్చర్ అసిస్టెంట్ లక్ష్మి ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి,నాగమణిరెడ్డి,కేశవరెడ్డి శివారెడ్డి,సుబ్బిరెడ్డి సచివాలయం ఇబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం అలవర్చుకోవాలి



**లింగాల మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని వైయస్సార్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లా బకాష్ అన్నారు. పది రోజులు క్రితం లింగాల మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ నారాయణ రోడ్డు ప్రమాదంలో కాలు చెయ్యి విరిగి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రావడంతో పులివెందుల సింహాద్రిపురం లింగాల తొండూరు వేముల మండలాల్లో ఉన్న ఫోటో స్టూడియో యజమానులు 20000 రూపాయలను నారాయణ కు అందజేశారు. అలాగే 6500 నిత్యవసర సరుకులను వారికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ లో సభ్యత్వం తీసుకొని ఉన్న ప్రతి ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ కు యూనియన్ తరపున ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగిన వారికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు ప్రసాద్, కార్తీక్, కుళ్లాయప్ప నాగేంద్ర శివ సింహాద్రిపురం శీను తదితర ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు

# ఈ నెల 26న దేశవ్యాప్త నిరసన దినం జయప్రదం చేయండి

## ఎల్ఐసి లో నూతన నియామకాలు చేపట్టాలి - ఎల్ఐసి యూనియన్ జాతీయ కోశాధికారి బిఎస్ రవి, జోనల్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** 29 కార్మిక చట్టాలని కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికవర్గ హక్కులను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త నిరసనలను నవంబర్ 26 న జయప్రదం చేయాలని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (AIIEA) జాతీయ కోశాధికారి బి ఎస్ రవి పిలుపునిచ్చారు. స్థానిక ఎల్ఐసి ఆవరణలో జరిగిన యూనియన్ డివిజన్ 31వ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 2014 నుండి ఇప్పటి పాలకులే అధికారంలో ఉన్నారని, అప్పటినుండి ప్రతియేటా జరిగే 'ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్' వార్షిక సంప్రదింపుల సమావేశాలు జరగడం లేదని అన్నారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ మహాసభలో జోనల్ ప్రధాన కార్యదర్శి కా.రవీంద్రనాథ్ మహాసభలు ప్రారంభిస్తూ మాట్లాడుతూ... ఎల్ ఐ సి సంస్థ వ్యాపారం ప్రజల నమ్మకం, సిబ్బంది సేవలు, ఫీల్డ్ ప్రతినిధుల పట్టుదల వల్ల బాగా పెరుగుతోందని, ఐతే అందుకు అనుబంధంగా సిబ్బంది సంఖ్య పెరగకపోగా క్రమంగా భారీగా తగ్గుతూ వస్తున్నదనీ అన్నారు. అందువల్ల తక్షణం క్లాస్ 3,4 కేటగిరీలలో నూతన నియామకాలు చేపట్టాలని అన్నారు. 1995 పాత పెన్షన్ విధానాన్ని తారతమ్యం లేకుండా అందరికీ వర్తింప చేయాలని అన్నారు. జోనల్ కోశాధికారి కా.ఆర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఎల్ ఐ సి సంస్థకు ఫంక్షనల్ అటానమీ, ఉద్యోగుల్లో 86% సభ్యత్వం ఉన్న తమ ఎ.ఐ.ఐ.ఇ.ఎ. యూనియన్ కు తక్షణం గుర్తింపు ఇవ్వాలని కోరారు. మహాసభ ఈ డిమాండ్లను ఆమోదిస్తూ తీర్మానించింది. డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి ప్రవేశపెట్టిన వార్షిక కార్యవర్గ నివేదిక, జమా ఖర్చుల నివేదికలను మహాసభ ఆమోదించింది. మహాసభ ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. అధ్యక్షుడు :అవధానం శ్రీనివాస్, కడప, ఉపాధ్యక్షులు :జి. శ్రీనివాసులు, కడప కె.పి. సూరిబాబు, అనంతపురం, జి. నాగన్న, ఆత్మకూరు, డి.వి. సుధాకర్ రెడ్డి, జమ్మలమడుగు, ప్రధాన కార్యదర్శి, ఎ.రఘునాథ రెడ్డి, కడప, సంయుక్త కార్యదర్శులు, జి.వారిజాతమ్మ, కడప,







బి.అమీనా పర్వీన్, కడప, ఆర్. సునీయ కుమార్, కర్నూలు ఎస్. శ్రీనివాసులు, కదిరి, కోశాధికారి జిపి. రత్నకిషోర్, సహాయ కోశాధికారి, ఎస్. నసీరుల్లా ఖాన్, మహాసభలో పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు అక్బర్ బాషా, శ్రామిక మహిళా కన్వీనర్ శ్రీకృష్ణ, ఇన్సూరెన్స్ సంఘాల ప్రతినిధులు శంకర్ రావు, చంద్రపాల్, మురళీకృష్ణారెడ్డి, నిత్యానంద రెడ్డి, రామాంజనేయులు, కిషోర్, సిఐటియు ప్రతినిధులు మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు శ్రీనివాసులు రెడ్డి, అజీజ్, మెడికల్ రేప్స్ రామాంజుల్ రెడ్డి, టెలికం సుబ్బారావు, సుధాకర్, విద్యుత్ శివశంకర్ తదితరులు మాట్లాడారు.



# రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి : ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, విద్య, వైద్యం ఉద్యోగాలా కోసం జరిగే రౌండ్ టేబుల్ సమావేశం ను జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ కోరారు.సోమవారం వేంపల్లి లో వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ రెడ్డి గారిని,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసి రెడ్డి గారిని ప్రయివేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి గారిని కలిసి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం ద్వారా ఈ ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందని, కానీ ఈ ఉక్కు పరిశ్రమ నిర్మాణం హామీలతోనే కాలం గడిపేస్తున్నారన్నారు... ఈ ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తతే ఇక్కడ చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. అదేవిదంగా రాయలసీమ ప్రాంతం లో కొత్త గా ఏర్పాటైనా ప్రభుత్వ రంగంలోని మెడికమ్ కాలేజీ లను రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రయివేట్ వ్యక్తులకు అప్పాజెప్పేందుకు కుట్రలుపన్నుతుందన్నారు. దీని వలన ఈ ప్రాంతంలోని విద్యార్థులు మెడికల్ విద్య చదుకోవడానికి కష్టం అవుతుందని, రూ.కోట్ల ఖర్చవుతుందన్నారు. ప్రజలకు వైద్యం కూడా ప్రయివేట్ అక్కడ చూపించుకోలేన్నారు.



కడప బెంగళూరు రైల్వే లైన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య తో ఉండగా, ప్రభుత్వాలా నిర్లక్ష్యల వలన నిర్మాణం పూర్తి కాలేదని, ఇది పూర్తతే కడప జిల్లా మెట్రోపోలీటన్ సిటీ తో అనుసంధానం వలన ఎంతో అభివృద్ధికి ఆస్కారం అవుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై, ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలనిమనవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో RSF నాయకులు మల్లికార్జున, శివ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# రేనాటి వీరుడు, తొలి స్వాతంత్ర్యయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని వివిధ సంఘాల నాయకులు అన్నారు. రేనాటి సూర్యచంద్రుల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 219వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ బ్రిటీషర్లకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు చేసి ఉరికంభం ఎక్కిన నరసింహారెడ్డి విగ్రహం కడపలో ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు స్ఫూర్తివంతంగా ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన స్థలం, వనరులు సమకూర్చాలంటూ ప్రభుత్వాన్ని గట్టిగా కోరాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రెడ్డిసేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజులు మాట్లాడుతూ ఉయ్యాలవాడ త్యాగాన్ని అందరూ గుర్తించుకోవాలన్నారు. నగరంలో స్థలం కేటాయిస్తే తమ సంఘం తరుపున మూడు నెలల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన తిరుగుబాటు, త్యాగం, చరిత్ర భావితరాలకు తెలియాలంటే విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. మానవతా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అవటాల రామాంజులరెడ్డి మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి గొప్ప తిరుగుబాటు చేశారని వివరించారు. అయితే చరిత్రకారులు ఆయనను విస్మరించడం విచారకరమన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆనాటి కడపజిల్లాకు చెందిన వారు కావడం జిల్లా వాసులకు గర్వకారణమన్నారు. ఆయన త్యాగం, పోరాటం భావితరాలకు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వందల, వేల ఎకరాలు కట్టబెడుతున్న ప్రభుత్వం రేనాటి సూర్యచంద్రుల విగ్రహాల ఏర్పాటుకు కూడా స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. జానమద్ది సాహితీ పీఠం ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తొలి స్వాతంత్ర్య యోధుడని తెలిపారు. ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. నరసింహారెడ్డితోపాటు ఉయ్యాలవాడ గ్రామానికే చెందిన మహాదాత బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాన్ని కూడా కడపలో ఏర్పాటు చేయాలని, అందుకు అన్ని వర్గాలు నడుం బిగించాలని కోరారు. సీపీఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నరసింహారెడ్డి తిరుగుబాటు స్వాతంత్ర్య ఉద్యమంలో భాగమేనని తెలిపారు. ఆయన తిరుగుబాటు జాతీయోద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. భూమి శిస్తు చెల్లించలేని రైతులను నాటి ప్రభుత్వం జైలుపాలు చేసిందన్నారు. బ్రిటీషు పాలనలో అవస్థలు పడిన అన్ని వర్గాల ప్రజలు నరసింహారెడ్డి తిరుగుబాటులో పాల్గొన్నారన్నారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కడప నగరంలో నరసింహారెడ్డి విగ్రహం ఏర్పాటు చేస్తే తమవంతుగా సహకారం అందజేస్తామని హామి ఇచ్చారు. రేనాటి సూర్యచంద్రుల విగ్రహాలు కడపలో ఏర్పాటు చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి విన్నవించాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, పీఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, యూట్యూబర్ దండా ప్రసాద్, గౌరీశంకర్, పర్యాటక ఫోటోగ్రాఫర్ గొబ్బూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## షా సోషల్ జస్టిస్ ఫర్ హెచ్.ఆర్. కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా శ్రీనివాసుల రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరానికి చెందిన మాలే శ్రీనివాసుల రెడ్డిని షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షా మహమ్మద్ చేతుల మీదుగా నియమాక పత్రం,ఐడీ కార్డు మాలే శ్రీనివాస్ రెడ్డికి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా షా మొహమ్మద్ మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా వారు మన దగ్గరకు వస్తే వారికి తగు న్యాయం చేయవలసినదిగా బాధ్యత మనపై ఉందని గుర్తించుకోవాలని వివరించారు. మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. అనంతరం శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ తనకి పదవి ఇచ్చినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు షా మహమ్మద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు న్యాయం చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సీవీల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షులు ఆమీన్ పీరా, రాష్ట్ర సభ్యులు బాలాజీ, ఏపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కె. రోడా మెర్సీ, విజయ్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ భృతి అందేనా

**నిద్యోగ యువతకు ఇచ్చిన హామీలుఅమలు ఎప్పుడు అమలు చేస్తారు ముఖ్యమంత్రి**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు ఎప్పుడు అమలు చేస్తారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ తెలిపారు.సోమవారం నాడు బద్వేలు నందు కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు. అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు.చదువు కున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారు అన్నారు.అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి 3000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్ లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో బద్వేలు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు షరీఫ్,ఆదిల్ పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**వన్ టౌన్ సిఐ చిన్న పెద్దయ్య**



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో నేరని యంత్రణ, శాంతిభ ద్రతల పరిరక్షణలో భాగంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ చిన్న పెద్దయ్య రౌడీ షీటర్లకు, నేర చరిత్ర కలిగిన వారికి సోమవారం పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ వారిని హెచ్చరించారు.

## గుడిపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏవో అమర్నాథ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం గుడిపాడు గ్రామంలో నిర్వహించిన టిడిపి మండల కన్వీనర్ రెడ్డి వెంకటరమణ రెడ్డి,ఎంపీడీవో సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతన్న మీకోసం వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు పంచ సూత్రాలపై అవగాహన కార్యక్రమం ఈనెల 24 నుంచి 29 వరకు రైతన్న మీ కోసం కార్యక్రమంలో వ్యవసాయం లాభసాటి చేసేందుకు పంచ సూత్రాలు ద్వారా రైతులను నేరుగా కలిసి అవగాహన కల్పించడం జరుగుతుంది.

ఇందులో భాగంగా ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు సాగునీటి పొదుపు మార్కెటింగ్ తగ్గట్టు డిమాండ్ పంటల సాగు, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాలు అందజేయడం పంటలకు మద్దతు ధరతో పంట కొనుగోలు వ్యవసాయ యాంత్రీకరణ పొలం పిలుస్తుంది పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకము వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ రైతులకు అండగా ఉందని వివరించారు.ఆధునిక సాగు పద్ధతులు తెలిపే ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను రైతులకు డౌన్లోడ్ చేయించి ఎలా ఉపయోగించాలో క్షేత్ర సాయి సిబ్బంది వివరించారు. ఇందులోవివరించారు. ఇందులో భాగంగా



మండల వ్యవసాయ అధికారి మరియు ఎంపీడీవో వారి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మరియు క్షేత్ర స్థాయిలో కార్యక్రమం అమలు తీరు గుడిపాడు గ్రామంలో పరిశీలించడం జరిగినది. అలాగే దువ్వూరు లో టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు రైతును కలిసి రైతన్న మీకోసం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకురాలు మాధవిలత, గురులక్ష్మి, మహిళా పోలీస్ శ్రీ రూపా తదితరులు పాల్గొన్నారు.

## బిసిలపై దాడులను బిసి ప్రజా చైతన్య సమాఖ్య ఖండిస్తూ వారికి అండగా వుంటుంది

**బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బిసిలపై దాడులను బిసి ప్రజా చైతన్య సమాఖ్య ఖండిస్తూ వారికి అండగా వుంటుందని బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక గీతాశ్రమం వీధిలోని బిసి ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత శుక్రవారం రాత్రి ప్రొద్దుటూరు కు చెందిన బిసి వ్యక్తి, తనికంటి జూవెలర్స్ యజమాని తనికంటి శ్రీనివాసులు అనే వ్యక్తి అతని భార్యతో కలిసి ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళ్లే సమయంలో పోలీసులు అతనిని అరెస్టు పేరుతో కిడ్నాప్ చేసి, పట్టణంలోని ఓ ప్రవేట్ స్థలంలో నిర్బదించారని, ఇది పోలీసులు చేసే చర్యేనా అని ప్రశ్నించారు. ఈవిధంగా పోలీసులు నూతన ఒరవడికి తెర లేపడం సరికాదని తెలిపారు. అసలు అతను ఎవరెవరికి ఎంత అప్పు చేశారో, అతనిపై ఎవరు కేసు పెట్టారో ఇంత వరకు తెలపకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో తాము సిఐని కలవాలని చూడగా అతను అందుబాటులో లేరన్నారు. అదేవిధంగా అతని నుండి 7 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, షాపు తాళాలు స్వాధీనం చేసుకోవడం సమంజసం కాదన్నారు. గత వైసీపీ పాలనలో మాదిరే పోలీసుల తీరు వుంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సహించరని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాధితులను విడుదల చేయడంతో పాటు వారి



ఆస్తి పత్రాలు, షాపు తాళాలు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే ద్వారా సీఎంను కలుస్తామని వివరించారు. బిసిలు కాకుండా వేరే కులస్తులైతే పోలీసులు ఈ విధంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నించారు. బిసి లపై దాడులను బిసి ప్రజా చైతన్య సమాఖ్య ఎప్పటికప్పుడు ఖండిస్తూ బిసిల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మడకా సంటేయ్య, కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులకు అండగా తాసిల్దార్ ఆర్ఐ మండలంలో వేల ఎకరాలు భూకబ్జా సిపిఐ

**రెవిన్యూ అధికారుల కనుసన్నుల్లో దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా సిపిఐ ఆగ్రహం**

**ఇంటి జాగా, బంజర భూమి సాధనకై తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నిరసన ధర్నా**




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాయినా, చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ లు అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కలసపాడు మండలంలో మామిళ్లపల్లె నరవ దళితులకు పది అడుగుల దూరంలో ఉన్న ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఒక్క సెంటు ఇంటి పట్టా ఇవ్వకపోవడం, ధనవంతులు మీరింత మేమంతా అని పంపకాలు పెట్టుకున్న రెవెన్యూ అధికారులు భూములకు కాపలా ఉండి ధనవంతులకు కట్టబెట్టడం, అదేవిధంగా చింతల పల్లె చెరువు సమీపంలో, అయ్యవారిపల్లె పొలము, తెల్లపాడు, వన్ బి లో, రామాపురం, తంబళ్లపల్లె గంగాయిపల్లి, ఇలా అనేక గ్రామాలలో నీ ప్రభుత్వ భూములు ఎకరాలకు ఎకరాలు దర్జాగా జెసిబి లు,, హిటాచిలు, డోజర్లు పెట్టి చదును చేసుకుంటే రెవెన్యూ అధికారులు కల్లుండి చూడలేని గుడ్డివాడిలా, చెవులు ఉండి వినలేని చెవిటి వాడిలా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సింధుజ దళితులు, ఎన్నిసార్లు చెప్పినా, మొరపెట్టుకున్న, అర్జీలు ఇచ్చిన, ఉపయోగం లేదు దానికి తోడు ధనవంతుల కోసం పనిచేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదనివారన్నారు. కలసపాడు టౌనుకు కూత వేట దూరంలో పుల్లారెడ్డి పల్లె గ్రామం లో ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమించుకొని రూములు కట్టడం, దిబ్బలు, బర్రెలకు పాగా లా పేరుతో ఆక్రమించుకుంటే , రెవెన్యూ అధికారులకు తెలియదు, ఈ విధంగా ప్రతి గ్రామంలోని ప్రభుత్వ బంజర భూమి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, ఎండెకరాల బంజరు భూమి ఇవ్వాలని , గతంలో ఇప్పటికీ మూడుసార్లు రెవెన్యూ అధికారులకు అప్లికేషన్ ఇచ్చిన కింది స్థాయిలో ఉన్న విఆర్ఓ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి అర్హుల జాబితా తేల్చకపోవడం సిగ్గుచేటని వారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కాలయాపన చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని లేని పక్షంలో రిలే దీక్షలు చేపట్టి మండలంలోని ప్రతి పేదవారికి న్యాయం జరిగే వరకూ దీక్షలు చేపడుతామని రెవెన్యూ అధికారులను వారి హెచ్చరించారు. అనంతరం తాసిల్దారు మధురవాణి మేడం గారికి వినతిపత్రం అందించి మండలంలోని అనేకవంతమైన భూములకు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాము, పై అధికారులైన రెవెన్యూ అధికారులకు నివేదిక పంపడం జరిగింది పై ఉత్తర్వులు మేరకు మేము యాక్షన్ తీసుకుంటామని వారు చెప్పడం, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్,ఏరియా సహాయ కార్యదర్శి పి వి రమణ, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సనమాల చెన్నయ్య, సఫా, మండల నాయకులు షరీఫ్ హరి, సుబ్బరాయుడు, చాంద్ భాష,ఓబులేసు,వరదరాజు, సునీల్, విజయేంద్ర, సలోమి, దుర్గయ్య, దానం, ప్రవీణ్, పరిమళ, మేరమ్మ, అధిక సంఖ్యలో మండలంలోని ప్రజలు, పాల్గొనడం జరిగింది.

## యాంటీబయోటిక్స్ సరైన పద్ధతిలో వాడాలి

కడప రిమ్స్ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగ శ్రీలత




కడప రిమ్స్, మేజర్‌న్యూస్ : యాంటీబయాటిక్ ను సరైన పద్ధతిలో వాడకం పై అవగాహన పెంచుకోవాలని కడప రిమ్స్ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగశ్రీలత పేర్కొన్నారు. ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలను ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహించారు. ఈ వారోత్సవాలను కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి జమున, జి జి హెచ్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రాజేశ్వరి, వైద్యాధికారుల సహకారంతో మైక్రోబయాలజీ హెచ్ ఓ డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ శ్రీలత ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు నిర్వహించారు. సోమవారం ఈ వారోత్సవాల ముగింపు సందర్భంగా డాక్టర్ నాగశ్రీలత ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో పలు పాఠశాలల్లో పోస్టర్ ప్రదర్శన, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పలుచోట్ల వైద్య విద్యార్థులు ఆరోగ్యం, చేతుల శుభ్రత, యాంటీ బయోటిక్స్ వాడకం పట్ల ప్రతిరోజు ఆసుపత్రి ఆవరణంలో అవగాహన నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం వైద్య విద్యార్థులు చేతుల పరిశుభ్రత మీద" ఫ్లాష్ మాబ్" ఆకర్షణీయంగా నిలిచింది. పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మైక్రో బయాలజీ విభాగం వారు అభినందన పత్రాలు, బహుమతులను అందజేశారు. చివరి రోజున వైద్య సిబ్బంది వైద్య విద్యార్థులు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ హెచ్ ఓ డి డాక్టర్ నాగ శ్రీలత మాట్లాడుతూ ఈ అవగాహన వారోత్సవాల ప్రధాన ఉద్దేశం యాంటీబయాటిక్స్ ను సరైన పద్ధతిలో వాడకం, స్వీయ పద్ధతుల ద్వారా కాకుండా వైద్యులు సూచించిన మేరకు వాడాలన్నారు. అనవసర వినియోగాన్ని అరికట్టాలన్నారు. మనల్ని మనం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు యాంటీబయాటిక్స్ సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం పై శిక్షణ కార్యక్రమం

రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఏ.వో. సుమంత్ రెడ్డి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలంలోని చెన్నమ్మ రాజు పల్లి గ్రామంలో "రైతన్నా మీకోసం" పై శిక్షణ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి ఏవో సుమంత్ రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులు వ్యవసాయానికి సబ్సిడీ పరికరాలు కావాలని ఆయనను కోరారు. ఈ విషయంపై స్పందించిన ఏ.వో, ,మీ సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవించి కావలసిన పరికరాలను మీకు అందేలా చూస్తానని తెలిపారు.

## గొంటు వారి పల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమం



**కాశినాయన మేజర్‌న్యూస్:** కాశి నాయన మండలంలోని గొంటువారి పల్లె సచివాలయ పరిధిలో ఉన్న రైతుల కు" రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని సచివాలయ సర్వేర్ పి .నవదీప్ మరియు వెటర్నరీ అసిస్టెంట్, చంద్ర శేఖర్ కలసి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల సమస్యలను అడిగి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. అన్నదాత సుఖీభవ లో మోడీ డబ్బులు మరియు రాష్ట్ర డబ్బులు పడనటువంటి వారి సమస్యలను సచివాలయం వచ్చి పరిశీలించుకోవాలని వారు తెలిపారు. సచివాలయ సిబ్బంది ఎవరైనా వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిబిసిడబ్ల్యూఓ ఏబిసిడబ్ల్యూఓలను సస్పెండ్ చేయాలి

బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఆర్ఎస్‌యు ధర్నా.
సస్పెండ్ చేయకపోతే ఉద్యమాల కొనసాగిస్తాం




కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా డిబిసిడబ్ల్యుఓ. ఏబిసిడబ్ల్యువో ను సస్పెండ్ చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు విజయవాడ కేంద్రం బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కడప జిల్లా డివిసి డబ్ల్యూ ఓ. ఏ బి సి డబ్ల్యూ వాళ్లపై అనేక ఆరోపణ రావడంతో ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో విచారించడం జరిగిందని వాస్తవంగా వారు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ విద్యార్థులకు పోషకాహారం అందుకుండా విద్యార్థులు పొట్ట కొట్టే ప్రయత్నం జరిగిందని. వెంటనే వారిపై విచారించి సస్పెండ్ చేయాలని గతంలో జాయింట్ డైరెక్టర్ దృష్టికి సమస్య తీసుకురావడం జరిగిందన్నారు. దానికి ప్రతిఫలంగానే కడప జిల్లా డీబీసీడబ్ల్యుఓ కార్యాలయంలో వాళ్లపై విచారణ జరిగిన తర్వాత నెల రోజులుగా వస్తా ఉన్నా కూడా సోకాస్ నోటీసులు ఇచ్చి సరి పెట్టే ప్రయత్నం అధికారులు చేస్తున్నారని ఆ విధంగా చేయడం వలన విద్యార్థులకు పోషకాహారం అందక విద్యార్థులు ఆకలితో అలమటించి పోతారని అవినీతి అక్రమాలకు నిలయంగా మారిన కడప జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈమధ్య విచారణ అనంతరం సోకాస్ నోటీసు కడప జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులకు ఇవ్వడం జరిగిందని దాంట్లో హెచ్ డబ్ల్యు ఓ ల పేర్లు పెట్టి రావడంతో కావాలనే బీసీ సంక్షేమ శాఖ అధికారులు హెచ్ డబ్ల్యు మానసికంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆ విధంగా చేయడం వలన హెచ్డబ్ల్యువోస్ ఆత్మహత్య చేసుకునే అవకాశాలు ఉన్నాయని వెంటనే వారి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురాంరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శాంతి, రాష్ట్ర కమిటీ సభ్యుల చరణ్, నూకరాజు, సూర్యనారాయణ, శ్రీకాంత్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో నాణ్యమైన పౌష్టికాహారం

జనసేన ఇంఛార్జీ డా.హరీష్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి పాలనలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని జనసేన నియోజకవర్గ ఇంచార్జీ డా.హరీష్ వెల్లడించారు. సోమవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యత లోపం రాకుండా, ప్రతి విద్యార్థికి కోడిగుడ్డు లభించాలని, వంట చేసేటప్పుడు పలు సూచనలు పాటించాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లికార్జున, నాయకులు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సిస్టర్ మేరీ గ్లోరీ కి సెయింట్ హుడ్ ప్రకటించిన పోప్



**కలసపాడు మేజర్‌న్యూస్:** సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ గుంటూరు నందు విశేష సేవలు అందించిన డాక్టర్ సిస్టర్ మేరీ గ్లోరీ ని వెన్నెరబిల్ గా పోప్ లియో16 నవంబర్ 21, 2025న ప్రకటించారు. ఈ సందర్భంగా బెంగుళూరు ప్రావిన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ సిస్టర్ థ్రెసియమ్మ ఈ లక్ష్యానికి మద్దతు ఇచ్చిన మరియు ప్రార్థించిన వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సిస్టర్ మేరీ గ్లోరీ ఈ అవార్డుతో సెయింట్ హుడ్ పురస్కారానికి దగ్గరలో ఉన్నట్లయింది. వీరు పేదలకు సేవ చేసినందుకు రోమన్ క్యాథలిక్ చర్చి మేరీ గ్లోరీని రోమన్ క్యాథలిక్ చర్చి గుర్తించింది. ఆమె జూన్ 23,1987లో ఆస్ట్రేలియాలో జన్మించారు. 1920 నుండి భారతదేశంలో మహిళలు, పేదలు, పిల్లలను స్వస్థత పరచటానికి తన జీవితం అంకితం చేశారన్నారు. సెయింట్ జోసెఫ్ స్కూల్లో ఆమె సమాధి మ్యూజియం ఉన్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జేఎంజె సంస్థ సిస్టర్లు రోమన్ క్యాథలిక్ మిషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని కలిసిన ఏబిఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని కలిసిన అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులునారుపల్లె జగన్ మోహన్ రెడ్డి. సోమవారం పులివెందులలో ఆర్పిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కలిసి రెడ్ల సమస్యల గురించి ఎంపీకి వివరించారు.

## స్త్రీ భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ



కలసపాడు మేజర్ న్యూస్

కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి గ్రామ సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు సోమవారం పోరుమామిళ్ల సీఐ హేమ సుందర్ రావు సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు,స్త్రీ భద్రత, సాయంత్రం ఈవిటీజింగ్, ట్రాఫిక్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వాట్సాప్ ద్వారా బెదిరింపులు, ఫోటో మార్ఫింగ్ వంటి బెదిరింపులు వస్తే అధైర్య పడవలసిన అవసరం లేదని ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. వ్యక్తిత్వ వికాసం,నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం కబడ్డీ అండర్-19 బండి ఆత్మకూర్ లో జరిగిన అసోసియేషన్ గేమ్స్ నేషనల్ రన్నర్ గా గెలుపొందిన వారిని సీఐ అభినందించారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుగ్గా పాల్గొని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
మంగళవారం
25 నవంబర్ 2025

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న టిడిపి ఇన్చార్జ్ రితీశ్ రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణం లోని అయ్యప్పస్వామి దేవస్థానాన్ని సోమవారం బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి లు సందర్శించారు. వారికి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## టొమాటో ప్రాసెసింగ్ అంశంపై ఐకార్ ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు



పులివెందులల మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో చిన్న రంగాపురం గ్రామ సమీపంలో ఉన్న ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి చేతులమీదుగా టమోటో ప్రాసెసింగ్ ఐ కార్ ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్ట్ ను ప్రారంభించారు. ఈ ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి ,రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్.వి. రమణ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ మణి విచ్చేశారు. షెడ్యూల్డ్ కమ్యూనిటీ వారికి టమాటో ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు అనే అంశం మీద మెళుకువలు, ఉపాధి అవకాశాలు గురించి శిక్షణ ఇవ్వబడుతుందని అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ విశ్వవిద్యాలయ అధికారులకు తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలుగా వ్యవహరిస్తున్న ఇంజినీర్ నజ్మా ప్రాజెక్టు యొక్క వివరాలు వచ్చిన విశ్వవిద్యాలయ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, ప్రాజెక్టు ప్రధాన పరిశోధకురాలు ఇంజినీర్ నజ్మా, ప్రాజెక్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను అన్ని రంగాల్లో ప్రోత్సాహం : ఏవో శివరామకృష్ణారెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రైతులనువ్యవసాయంతో వాటి అనుబంధ రంగాల్లో ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి తెలిపారు సోమవారంఏర్వ పాళెం గ్రామంలో నిర్వహిస్తున్న రైతు కుటుంబాల సర్వేను పరిశీలించారు సిబ్బందికి పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి రైతన్న మీకోసం కరపత్రాలను రైతులకు అందజేశారు డిమాండ్ ఆధారిత పంటలు నీటి భద్రత అగ్రిటెక్కు ఫుడ్ ప్రాసెసింగ్ మద్దతు ధర పాడి పరిశ్రమ తదితర వాటిపై దృష్టి సారించి రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు రైతు కుటుంబాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఎల్లారెడ్డిగ్రామ వ్యవసాయ సహాయకులు శివ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని జెసికి వినతి

**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** రిమ్స్ లో తొలగించిన శానిటేషన్ సూపర్వైజర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ ,నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్యలు జాయింట్ కలెక్టర్ శ్రీమతి అతిథి సింగారికి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా గత పది, పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న శానిటేషన్ సూపర్వైజర్స్ ను తొలగించడం అన్యాయం అని తెలిపారు. క్వాలిఫికేషన్ పేరుతో తీసేయడం మరి దుర్మార్గమని తెలిపారు. నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా రావద్దని మౌఖికంగా చెప్పడం దుర్మార్గమని తెలిపారు. మొన్న సురేష్, నిన్న వెంకటరెడ్డి, ఈరోజు మధు,సూరీలు మేనేజ్మెంట్ అంటూ రోజుకొకరు రిమ్స్ లో సంచరించడం ,కార్మికుల మీద పెత్తనం చేయడం దారుణమని జెసి గారికి విన్నవించారు. అంతేకాకుండా రోజుకొకరిని తీసుకోవడం సరైనది కాదని తెలిపారు. రోజుకు ఒకరిని తొలగించడం. సర్వీస్ లేని, క్వాలిఫికేషన్ కానీ ఏమీ లేకుండా జాయిన్ చేసుకుంటూ వేలాది రూపాయలు, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని చర్చ జరుగుతున్నట్లు ఆరోపించారు. వీటిపైన విచారించి పద్మావతి హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యంపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తొలగించిన కార్మికులను విధులకు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . సిఐటియు నాయకులు, శానిటేషన్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు స్పందించిన జెసి గారు: జిజిహెచ్ లో జరుగుతున్న పరిణామాల మీద వెంటనే రిపోర్ట్ ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ గారికి జెసి గారు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి సంఘటన పైన పూర్తి రిపోర్ట్ ఇవ్వాలన్నారు.

## అన్నదాతలకు అండగా 'రైతన్నా..! మీకోసం' కార్యక్రమం

**అట్లూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎలాంటి ప్రణాళికలతో ముందుకెళ్తోందో అన్నదాతలకు తెలియజేయాలని వారికి అండగా ఉండేందుకు 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టింది సోమవారం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం డిసెంబర్ రెండు వరకు చేపట్టనుంది సోమవారం అట్లూరు మండలం అట్లూరు బీసీ కాలనీలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ వ్యవసాయ సంబంధిత అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల అధికారులు సిబ్బంది రైతుల స్థితిగతులపై సర్వే చేయడం జరిగింది రైతుల ఇంటింటికి తిరుగుతూ అధికారులు నేరుగా మాట్లాడారు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్ ప్రభుత్వం మద్దతు అనే ఐదు సూత్రాల పట్ల రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రైతులకు సీఎం లేఖ కరపత్రాలను రైతులకు అందజేశారు ఇంటింటా ప్రచారంలో సేకరించిన సూచనలు సలహాలను ప్రణాళికగా తయారుచేసి డిసెంబర్ 3న రైతు సేవ కేంద్రాలలో వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితిగతి, నైపుణ్యాభివృద్ధిలో అధికారులు ఇంటింటికి తిరుగుతూ సర్వే చేసి రైతుల్లో శాశ్వత మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు అధికారులు ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏఎంసి డైరెక్టర్ పోలుబోయిన కుప్పయ్య యాదవ్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంగముని రెడ్డి, ఇన్చార్జ్ తహసిల్దారు శిరీష , వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య , రైతులు గజ్జల ఓబుల్ రెడ్డి, మట్లి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు సైబర్ నేరాలు, బైక్‌లపై అవగాహన

### సూచనలతో మహిళ, పురుష విద్యార్థులకు జాగ్రత్తలపై స్పష్టమైన మార్గదర్శనం - ఎస్సై పెద్ద ఓబన్న

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సోమవారం ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై జాగ్రత్తలు, మహిళ విద్యార్థులకు ప్రత్యేక జాగ్రత్తల సూచనలు, బాయ్స్ విద్యార్థులకు బైక్ వినియోగంలో సురక్షా విధానాలు పోలీస్ సిబ్బందితో కలిసి వివరించారు, విద్యార్థులు రియల్ టైమ్ ఉదాహరణలతో అవగాహన పొందారు, భవిష్యత్తులో ప్రమాదాలను తప్పించుకునే మార్గాలు స్పష్టంగా సూచించారు, ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని మంచిగా మెలగాలని తెలిపారు, ఈ సదస్సులో స్కూల్ హెడ్మాస్టర్ కె శ్రీనివాసులు ఉపాధ్యాయుని



## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**కమలాపురం మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సొసైటీకాలనీలో వెలసిన అయ్యప్పస్వామి వార్షికోత్సవాం సందర్భంగా అయ్యప్ప స్వామి గ్రామత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం ఆలయ గురుస్వామి డాక్టర్ నరసింహశర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి వివిధ రకాల పూజలు, అభిషేకాలు, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, అయ్యప్పమాలధారులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా కన్నెస్వాములు, ముత్తైదువులు దీపాలతో, బాణసంచాల మధ్య మేళతాలాలతో స్వామి వారి గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాత్రి కళశాల ఉద్వాసన అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. మరో గురు స్వామి లక్ష్మీనరసింహారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



